నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
03.03.2026

# తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ పదవి బాధ్యతల స్వీకరణ

- హాజరైన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, మర్చి 2 నీలగిరి వార్త :**

తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ లు ఆట్టహాసంగా పదవి బాధ్యతలు చేపట్టారు. సోమవారం తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్‌గా పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి మున్సిపల్కార్యాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు. చైర్ పర్సన్ చాంబర్‌లో వేద పండితులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. పూజల అనంతరంఎమ్మెల్యే సమక్షంలో పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. అలగే వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ లను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు పలువురు నేతలు, మాజీ కౌన్సిలర్లు అధికారులు చైర్ పర్సన్ నీరజ, బాల్ రెడ్డి దంపతులకు వైస్ చైర్మన్ రజాక్ లను శాలువాలు, పూలమాలలో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విందులో కార్మికులతో కలసి సహపంతి భోజనాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఛైర్పర్సన్, చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు అధికారులు చేశారు.



# ప్రగతినగర్ అంబీర్ చెరువు సుందరీకరణ

- పనులను త్వరలో హామీ ఇచ్చిన హైడ్రా కమిషనర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి సూచన మేరకు 276 డివిజన్ ప్రగతినగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జి హెచ్ ఎం సి 276 ప్రగతినగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులతో ప్రజా వాణిలో హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు అనంతరం ఆలేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబీర్ చెరువు సుందరీకరణ పనులను, వైకుంఠదామం పునరుద్దరన,చాపల మార్కెట్ సమస్యలను, చెరువులోకి చేరకుండా మురుగు నీరు డైవెర్షన్, వినతిపత్రం ఇచ్చాము అని దానికి హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో చెరువుల సుందరీకరణలో భాగంగా అంబీర్ చెరువు ఉన్నందున అతి త్వరలో పనులను ప్రారంభించ బోతున్నట్టు హైడ్రా కమీషనర్ స్పష్టం చేసినారు. మరియు ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఇంద్రజిత్ గారు, ఆలేటి శ్రీనివాసరావు , అరవింద్ నాయుడు, రాములు నాయక్,మహేష్ , తులసిదాస్ మరియు తది తరులు పాల్గొన్నారు.



# శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 286 కుత్బుల్లాపూర్ డివిజన్ (132 జీడిమెట్ల డివిజన్) పరిధి శ్రీ రాఘవేంద్ర కాలనీ లో శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకుబిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు నారాయణ,కృష్ణా రెడ్డి,రాములు గౌడ్,సతీష్, ఎం.కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్,ప్రవీణ్ రెడ్డి,మహీందర్ రెడ్డి,జ్ఞానేశ్వర్ గౌడ్,బాలరాజు,రవీందర్ రెడ్డి,అరుణ్,మల్లేష్ గౌడ్,ఉపేంద్ర,నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి,బాపన్న,రాజారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాధవ్ రెడ్డి,కృష్ణా రావు,సాయి బాబా,నార్లకంటి ప్రతాప్,కూన శ్రావణ్ గౌడ్,బాసుపల్లి సందీప్ గౌడ్,శివ తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

126 – జగద్గిరిగుట్ట డివిజన్ మగుదుమ్ నగర్ లో మైనారిటీ నాయకులు ముంతాజ్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజుల పాటు అల్లాను కొలుస్తూ ఉపవాసలు చేస్తూ అత్యంత నిష్ఠ తో నిర్వహించే ఉపవాస దీక్షలు, ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వివిధ డివిజన్లకు చెందిన నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరంలో

## - పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో

## - వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయ్యప్ప కుటుంబ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరం ను ఫిబ్రవరి 21 నుండి మార్చి 2 వరకు వికారాబాద్ లోని హరిత వ్యాలీలో ఏర్పాటు చేయడం జరిగినది ముగింపు కార్యక్రమానికి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్ రాహుల్ గాంధీ రావడం జరిగింది . వారిని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ కుటుంబ సమేతంగా కలిసినారు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారు అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన పదవిని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండుకుంటూ అనునిత్యం ప్రజలకై ప్రజా సంక్షేమానికై ప్రజా సమస్యలు తీర్చడంలో ముందు ఉంటూ. అభివృద్ధికి దోహదపడాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలని రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలను పాటు పడే వారిని అనునిత్యం ఖండించాలని. గాంధీ మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు మేలు చేసే విధంగా అధ్యక్షులు ఉండాలని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని వారితో ప్రేమగా మేలగాలని మహిళలను గౌరవించుకుంటూ వారి అభివృద్ధికి పాటుపడాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి



మాణిక్యం ఠాగూర్ విశ్వనాథన్ సచిన్ సావంత్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిలు పలక్ వర్మ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## - బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

సోమవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పై పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ పార్టీ సుభాష్ చంద్రబోస్ నగర్ రోడ్ నెంబర్ వన్ దగ్గర నుండి బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కలిసి ప్రజాసమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉన్న అనేక సమస్యలపై అక్కడ కాలనీవాసులను అడిగి తెలుసుకుని వారి సమస్యలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సుభాష్ చంద్రబోస్ నగర్ ప్రజలు ఓట్లేసి గెలిపించుకున్న ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి భూ కబ్జాదారుల కొమ్ము కాస్తూ నిలబెట్టే పార్టీని వదిలేసి కూలగొట్టే పార్టీలో చేరి కాలనీలా సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యే బినామీలకు అండగా ఉంటూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టిస్తూ కబ్జా చేసిన భూములను మరియు బినామీలను కాపాడుకోవడం కోసం గాంధీ ని శేరిలింగంపల్లి ప్రజలు గెలిపించలేదని ప్రజా సమస్యలు తీరుస్తాడని గెలిపించుకుంటే కాలనీవాసుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని పైగా సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో కనీసం బాత్రూం తలుపులు కూడా పెట్టుకోనీ యకుండా మిల్ట్రీ వాళ్ళు అరాచకాలు చేస్తుంటే మిల్ట్రీ వాళ్ళతో ఏ ప్రాబ్లం రాకుండా చూసుకోవలసిన ఎమ్మెల్యే వారితోనే కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామని జాగా ఉంటే కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 పైగా రేకుల ఇండ్లున్న



గుడిసెలు మీకు కనబడడం లేదా పైగా వారికి డ్రైనేజీ వాటర్ రాకుండా చేసి చిత్రహింసలు గురిచేస్తున్న ఎమ్మెల్యే కి తగిన గుణపాఠం చెప్పాలని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీవాసులకు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ఈకార్యక్రమంలో తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్ ముదిరాజ్, కాసాని శ్రీధర్, శ్రీనన్న, జహంగీర్, రవి, కృష్ణా నాయక్, తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజు వడ్డేరాజ్ చిన్న, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు వర్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అర్ధరాత్రి వి బి హెచ్ పి ఎస్ నేతలను అరెస్టు చేసి స్టేషన్ కు తరలింపు

## - అరెస్టు చేస్తే భయపడేది లేదు

## - హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పేట్ మండలం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన వేళ జిల్లాలో కలకలం అర్ధరాత్రి బీవీహెచ్పీఎస్ నేతల ఇండ్లకు వెళ్లి అరెస్టు చేసి స్టేషన్లకి తరలించిన పోలీసులు పోలీసుల తీరుపై భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ ఆగ్రహం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అక్రమ అరెస్టులకు బీవీహెచ్పీఎస్ నేతలు భయపడబోరని వెల్లడిలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వికారాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్పీఎస్. నేతలను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సంఘం తీవ్రంగా ఖండిస్తోందనీ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు పోతురాజు సుధీర్ అన్నారు వికలాంగుల హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న తమ సంఘం నేతలను ముందస్తు అరెస్టుల పేరుతో స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ




వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బంట్వారంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు ను దారూర్ మండలంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరిజన్ బాలరాజ్ ను దోమ మండలంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం చుక్కయ్యను జిల్లా వర్కింగ్ కమిటీ అర్ధరాత్రి వేళ బలవంతంగా అదుపులోకి తీసుకోవడం బాధాకరమని ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామనే భయంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులను ప్రయోగించి మమ్మల్ని నిర్బంధిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ. ఎన్ని అడ్డంకులు సృష్టించినా వికలాంగుల హక్కుల సాధనకై మా పోరాటం ఆగదు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండివైఖరి వీడి అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలి, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేసి రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వెల్లడించారు శంకర్ పరమేష్ పాలుగోన్నారు.

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా


## - నవాబుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 30 ఫీట్ల జెండా ఆవిష్కరణ

- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి
- రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి
- మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

బిజెపి నవపేట్ మండల అధ్యక్షులు చంద్ర కాంత్ అధ్యక్షతన మండల కేంద్రంలో బిజెపి 30 ఫీట్ల జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై తొలుత ఎల్లకొండ జాతర లో భాగంగా శ్రీ పార్వతి పరమేశ్వర రావు దర్శనం చేసుకొని పగనంతరం రాలీగా మండల కేంద్రానికి వచ్చి జెండాను ఎగరవేసి రాబోవు ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని, సిద్ధాంతాలతో పాటు రాజ్యాధికారం కూడా ప్రవరాజ్య స్థాపనకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ జిల్లా నాయకులు జగన్ గాలయ్య సర్పంచులు శేఖర్, మల్లేశం, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి రత్నం ఉపసర్పంచులు రాజశేఖర్ రెడ్డి ధీరత్ రెడ్డి అర్జున్ సీనియర్ నాయకులు కళ్యాణ్ రావు మల్లేశం రమేష్ మాణిక్యం రామ్ రెడ్డి పద్మారావు మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి గోపాల్ గౌడ్ రామచంద్రయ్య అశోక్ యువ నాయకులు శ్రీహరి శివ



నందకిషోర్ గౌడ్ శ్రీకాంత్ పరమేష్, దళిత మూర్ఛ నాయకులు శ్రీనివాస్ లక్ష్మణ్ ఓ బి సి మోర్చా నాయకులు శివ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎల్లకొండ పార్వతీ పరమేశ్వరుని దర్శించుచుకున్న

## - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

- ఘనంగా స్వాగతం పలికిన సర్పంచ్ కొండల్ యాదవ్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**

మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో గతవారం. రోజులుగా ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్న పార్వతీ పరమేశ్వ రుల ఎంతో వైభవంగా జరుపుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు ప్రసిద్ధిగా ంచిన శివపార్వతుల ఆశీర్వాదాన్ని స్వీకరించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. ఎల్లకొండ సర్పంచ్ కొండల్ యాదవ్ సమక్షంలో. ఎల్లకొండ గుట్టపై వెలిసిన పార్వతీ పరమేశ్వరుల. ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అన్నారు. పార్వతీ పరమేశ్వరుల ను పూజించిన ప్రతి ఒక్క కుటుంబానికి అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉంటారని శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కొట్టదని అందువల్లనే ప్రతి కుటుంబం ఆ ఈశ్వరుని నామస్వరములు ఉండాలని గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ అన్నారు. ఎంపీ. కొండ విశ్వేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్. ఎల్లకొండ లో జరిగే ఉత్సవాలకు రావడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. సాయినాథ్, యాదవ్ రామచంద్రయ్య ఉపసర్పంచ్, ఎం ప్రకాష్, అజముద్దీన్, గాలయ్య, వెంకటయ్య, నరేష్,



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి...!

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన మహేందర్ రెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా వారికీ మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ హాజరై విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉద్యమకారులందరికీ 250గజాల ఇంటి స్థలం, ఉద్యమకారులను స్వతంత్ర సమయోధులుగా గుర్తించాలన్నారు. అదేవిదంగా ఉద్య మకారులను పరిగణలోకి తీసుకొని వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం వాటా అమలు చేయాలని అన్నారు. ఉద్యమ కారులను గుర్తించి నెలనెలా గౌరవవేతనం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించకుండా ఉద్య మాన్ని ఎంతో శ్రమకోర్చి కష్టనష్టాలు భరించి, తెలంగాణ సాధనలో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కందడా నాగిరెడ్డి ,బిఆర్ స్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ ,ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఉద్యమకారులు , ప్రభాకర్ రెడ్డి , కావలి శేఖర్, అశోక్ ముదిరాజ్ , సిద్ధికి ,కేదార్ నాథ్, రఘుపతి రెడ్డి ,సికిందర్ రెడ్డి, కెసిఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు మాణిక్య రెడ్డి , మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు, అన్న సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గిద్ద గ్రామాన్ని సందర్శించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

- స్వాగతం పలికిన సర్పంచ్ శ్రీధర్ రావు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబు పేట్ మండలం**

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నవపేట్ మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో పలు అంశాలపై చర్చించి ఎన్నో సంవత్సరాలుగా పూర్వీకుల కాలం నుండి నిర్మించిన కఛేర్ కట్టను సందర్శించి పూర్తిగా కూలిపోయే పరిస్థితిలో ఉన్న భవనాన్ని కొత్తగా నిర్మించి ప్రజలకు అవసరమయ్యే విధంగా అభివృద్ధి చేస్తానని అన్నారు ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన కట్టను అందరికీ అందుబాటులో ఉండేలా గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని అందులోని మహిళలకు ఉపాధి కల్పించే భవనం కూడా అందులోనే ఏర్పాటు చేసి మిగతా రూములను ఆఫీసులుగా వాడుకునేందుకు యువకులకు పనికొచ్చే విధంగా చేస్తానని అన్నారు . భవనానికి సంబంధించి పూర్తి వివరాలను గ్రామ సర్పంచ్ శ్రీధర్ రావు ను అడిగి తెలుసుకున్నారు త్వరలో బోనానికి సంబంధించిన ఇరువైపులా ఫోటోలు తీసి పంపించాలని అన్నారు ఏమైనా గ్రామంలో సమస్యలు ఉంటే సర్పంచ్ ద్వారా నాకు తెలియచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో. వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్, ఉప



సర్పంచ్ అర్జున్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరసింహులు, జి శ్రీనివాస్, ఎస్ రామ్ రెడ్డి, పద్మారావు, పేట శివకుమార్, పోతురాజు త్యాగరాజు , గణపురం పోచయ్య, ఏ. మానేయ , దాసరి కుమార్ , నర్సింలు, హాజీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య

- నిందితులను వెంటనే పట్టుకుంటాం సీఐ వెంకట్ ఎస్సై పుండ్లిక్ అన్నారు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట్ మండలం ఎత్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన మినేపల్లి బాలమణి (45)దారుణ హత్యకు గురైన సంఘటన నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మినేపల్లి బాలమణి శంకర్ పల్లిలో కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తుంది. శనివారం వారి అక్క యాదమ్మ,చెల్లీ భారతమ్మ గుబ్బడి పత్తేపూర్ వారు వచ్చారు నేను కూడ ఎల్లకొండకు వెళ్తానని కుమారుడు శేఖర్ కి చెప్పి బాలమణి ఎల్లకొండ జాతర కోసం వెళ్లింది. దేవుడి దర్శనం అనంతరం రాత్రి హనుమాన్ దేవాలయం వద్ద జరుగుతున్న భగవతం చూస్తుండగా సుమారు 4 గంటల బస్సుకు నేను శంకర్ పల్లి పోతాను అని అక్కడనుండి వెళ్ళిపోయింది. కుమారుడు శేఖర్ ఉదయం ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో గ్రామానికి వచ్చి సీసీ కెమెరాలు చూసి సర్పంచ్ కి సమాచారం ఇచ్చి శంకర్ పల్లికి కుమారుడు వెళ్లిపోయాడని చెప్పారు. 2వ తేదీన అంజదా 11. 45నిమిషాలకు ఎల్లకొండ గ్రామం పులికుంట గుట్ట సమీపంలోని ఓ మహిళా మృతి చెంది ఉందని తెలిపారు. వచ్చి చూడగా ప్రధాన రోడ్డు సమీపంలో పంట పొలంలో బాలమణిని ఎవ్వరో దుండగులు గొంతు కోసి దారుణ హత్యచేసినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న సీఐ వెంకట్,ఎస్సై పుండ్లిక్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్ స్కాడ్, క్లూస్ టీం సిబ్బంది ఆధారాలు సేకరించారు. కుమారుడు శేఖర్ అమ్మను గొంతు కోసి ఆమె వద్ద ఉన్న 3తులాల బంగారం, 5 మసాలా కమ్మలు,18 తులాల



పట్టగొలుసులు తీసుకెళ్లిన వారిపై చట్టపరమైన ఆశ్చర్యలు తీసుకోవాలని తగు న్యాయం చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జీ. పుండ్లిక్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యా హై స్కూల్ లో ఘనంగా హోలీ వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**



హోలీ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి మండల పరిధిలోని అంజయ్య నగర్ లో గల విద్యా హై స్కూల్ విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. రకరకాల రంగులతో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా గడిపారు. స్కూల్ డైరెక్టర్ త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ మనుషులకు హాని కలిగించకుండా ఉండేందుకు సహజ సిద్ధమైన రంగులు వాడాలని సూచించారు. చిన్నా పెద్ద అడా మగ తేడా లేకుండా అందరూ కలసి జరుపుకునే ఏకైక పండుగ హోలీ ఒక్కటేనని పేర్కొన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బంది కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.




## కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారి గణేష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ):కుత్బుల్లాపూర్ :**




కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన జూనియర్ అసిస్టెంట్ (ఇన్-ఛార్జ్ గ్రామ పాలనా అధికారి) జి. గణేష్, ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కారు. బాధితుడి నుంచి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ప్రాసెస్ చేయడానికి గణేష్ రూ. 20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గతంలోనే రూ. 5,000 అడ్వాన్గా తీసుకున్నారు. మిగిలిన రూ. 15,000 నగదును సోమవారం బాధితుడి నుంచి తీసుకుంటుండగా, సిటీ రేంజ్-1 ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ. 15,000 లంచం నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, ఆయనను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని, ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 1064 కు లేదా వాట్సాప్ నంబర్ 9440446106 కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు కోరారు.

## కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన కృష్ణానగర్ & భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని సూరారం డివిజన్ లో గల కృష్ణానగర్ & భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి సమస్యల పై మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో సూరారం డివిజన్ లో గల కృష్ణానగర్ మరియు భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ కాలినీలలో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నికలిసి తమ సమస్యలను వివరించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలను పునరుద్ధరిస్తామని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ శుభకార్యాల సంబంధించిన ఆహ్వాన పత్రికలను నివాసంలో శ్రీశైలం గౌడ్ కి అందజేశారు...ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బషీరుద్దీన్, గణేష్ రెడ్డి, నాగరాజు చారి, కలీం మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు చర్యలు తీసుకోండి

- బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్లోని ప్రజావాణిలో సిపిఐ ఆధ్వర్యంలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో చెరువులు, కుంటలలో గుర్రపు డెక్కలతో నిండిపోవడం వల్ల వాటిని ఆధారం చేసుకొని దోమలు పెరిగిపోతువున్నాయి అని అన్నారు. కనుక దోమలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లింగంపల్లి గ్రామంలో రైతులు వెళ్లే రోడ్డు పనులు చేయిస్తున్న గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నబాబుపై మండలం**

నవాబు పెట్ మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మల్లన్న గుడి నుండి లింగంపల్లి పొలిమేర వరకు రైతులు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా చెట్లను ముండ్లపొదలను జెసిపితో తొలగించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ సంత నిధులతో రోడ్డు పనిని పూర్తిగా తీసివేయడం జరిగిందని పేర్కొన్నారు రైతులకు వెళ్లి మార్గంలో మహిళలు చెట్లు ముండ్లపదులు ఉండడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని అందువల్లనే రైతులు వెళ్లేందుకు మార్గం సరిగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే ప్రతి రోడ్డును చెట్లు వదలకుండా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు. గౌతమి శంకర్ గౌడ్, కండ్లపల్లి పాండు, కండ్లపల్లి మల్లయ్య, కత్తి పాండురంగం, పావని భీమయ్య, గోవింద్ రెడ్డి, టి పాండురంగం గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అందె మోహన్‌కు ఘన సన్మానం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన అందె మోహన్ ను సోమవారం సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 14వ వార్డు కౌన్సిలర్‌గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యువ నాయకుడు అందె మోహన్ అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సేవా దృక్పథం కలిగిన యువ నాయకత్వం:ఈ కార్యక్రమంలో నీల రవీందర్ మాట్లాడుతూ.. యువకుడు, ఉత్సాహవంతుడైన అందె మోహన్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, ఇప్పుడు మున్సిపాలిటీ మొత్తానికి తన సేవలని విస్తరించడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో కప్పి, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అందె మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో ఎల్కుర్తి నారాయణ (ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు) హన్మారి మురళీధర్ (మండల మాజీ అధ్యక్షులు) శ్యాం సుందర్, భక్తవత్సల్, నిరంజన్, మల్లేష్, అభిలాష్, వేణు, తేజ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. చివరగా అందె మోహన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు మరియు తనను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు షాద్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




## ఘనంగా హఫీజ్‌పేట్ జనప్రియ సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం

### - పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వహణ కమిటీ చే సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై ఆలయంలో సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, లోకకళ్యాణం కోసం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, గురుప్రసాద్, రాముగౌడ్, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాస్ , నాయుడు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మాజీ స్పీకర్ శ్రీపాదరావు కు నివాళులు


**దేవరకొండ నీలగిరి వార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతిని దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ముసిని అర్చన , ఏ ఈ రాజు ,శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, పొన్నబోయిన సైదులు, గుద్దేటి సత్యం , పద్మ రాకేష్, కవిత, శక్రు నాయక్ ,నీల రవి ,రమాకాంత్, శక్రునాయక్, ప్రశాంత్, అంకూరి రాజేష్, అలివేలు, లక్ష్మి, అంజూర,లు పాల్గొన్నారు.



## పార్టీలకు అతీతంగా తాండూరును అభివృద్ధి చేసుకుందాం

### - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు, మార్చి 2 నీలగిరి వార్త :**

పార్టీలకు అతీతంగా తాండూరును అభివృద్ధి చేసుకుందాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని, మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి కి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ కి, కౌన్సిలర్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విశ్వాసంతో తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు ఇచ్చారని అన్నారు. గత రెండేళ్లుగా ఎమ్మెల్యేగా చేసిన పనితీరును చూసి ఓటు వేయాలని కోరగా ప్రజలు పూర్తిగా మాకు మద్దతుగా నిలి చారన్నారు. ఎన్నో కుట్రలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించిన్నట్లు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కృషి చేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు, అనంతరం తాండూర్ అభివృద్ధే మా ఎజెండా అన్నారు.త్రాగునీటి సమస్యపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో కాగ్న వాటర్ సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థపై ముఖ్యమంత్రి పరిగి సభలో మాటిచ్చారన్నారు. ఎమ్మెల్యేగా నేను మాట్లాడిన దానికంటే చేసిన అభివృద్ధి ప్రజల ముందే కనిపిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే సొంత మండలంలోనే అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది, విమర్శలు చేసే వారు వాస్తవాలను గుర్తించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మాజీ ఎమ్మెల్యే టీజర్, సినిమాతో పాటు ఆయన సినిమా టాకీస్ కూడ బంద్ అయ్యిందన్నారు. చివరిగా గ్రామ పంచాయతీ , మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేసే సమయం కాదు అభివృద్ధిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టే సమయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసుదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ రాహుఫ్, పట్లోళ్ళ నర్సింలు, నయీం అప్పు, మహిళ నాయకురాలు మమత, మాధవి, ప్రభావతి తో పాటు తాజామాజీ పలువురు కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని సేవలకి స్ఫూర్తి ప్రధాత డి ఎస్ ఆర్ కె ప్రసాద్





**మియాపూర్ నీలగిరి వార్త**

గత 20 సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిదిలో ప్రజలకు విశిష్ట సేవలను అంది స్తూ, రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి, ప్రజలతో ప్రతి రోజు మమేకమై ప్రజల అవసరాలు తీర్చడం ఆయనకు అలవాటుగా మార్చుకున్న వ్యక్తి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించి, స్వైన్ ఫ్లూ మందులు దగ్గరనుంచి, కరోనా వాక్సినేషన్స్ వరకు, అర్హులయిన వారికి రేషన్ కార్డ్స్, పెన్షన్స్ ఇప్పించడం కరోనా సమయం లో ఉచిత మందుల పంపిణీ, నిత్యావసరాల పంపిణీ, పేద ప్రజలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్స్, దుప్పట్లు, వికలాంగులకు చేయూత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో, కర్నూలు, విశాఖపట్నం వరద బాధితులకు నిత్యావసరాలు, విరాళాలు, దుప్పట్లు, పంపిణి వంటి ఎన్నో సేవలు అందించడం జరిగింది, యువ ఇంజనీర్ కి యాక్సిడెంట్ జరిగితె నిమ్స్ హాస్పిటల్ లో వారికి చికిత్స కోసం ధన సహాయం చేయడం జరిగింది. గవర్నమెంట్ స్కూల్స్ లో పుస్తకాలు, ఎక్సమినేషన్ కిట్స్, ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది, ముఖ్యంగా పలు కాలనీలలో కార్పొరేట్ హాస్పిటల్స్ వారిని తీసుకొచ్చి ఇప్పటికి 15 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, పేద వారికి అండగా ఉంటూ, సమాజ సేవ చేస్తున్నారు, ప్రసాద్స్ ఫౌండేషన్ లో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో పాటు లీలా ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ గా, ప్రోగ్రాం చీఫ్ కో ఆర్డినేటర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. యువతకు క్రికెట్, షటిల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది, ముఖ్యం గా చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ రవి కుమార్ సహకారంతో, వారి స్ఫూర్తి తో ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించడం, పేదల పాలిట ఒక వరం గా భావిస్తున్నట్లు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు, అనాథ పిల్లలకు ఫ్రూట్స్, బ్రెడ్స్, నిత్యావసరాలు, గత 20 సంవత్సరాలలో అనేక సార్లు సహాయం చేయడం జరిగింది. అనాథలు ఫుట్ పాత్ మీద పడుకునే వారిని గుర్తించి వారికి ఆహారం అందించడం, వారికి దుప్పట్లు అందించడం జరిగింది. అలాగే సేవే లక్ష్యం సేవే ముఖ్యం అనే నినాదం తో ఎన్నో కార్యక్రమాలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేల సంఖ్యలో మొక్కలు నాటారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మెన్ గా, అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కళ్ల అద్దాల పంపిణి, కంటి రెటీనాలు కలెక్ట్ చేయడం జరిగింది, ముఖ్యం గా ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఏ కార్యక్రమం తలపెట్టినా అందుబాటులో ఉండడం, తలపెట్టిన కార్యక్రమం కోసం అహర్నిశలు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది అని ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ తెలిపారు. అలాగే మా ప్రసాద్స్ ఫౌండేషన్ రీల్స్ కాదు రియల్ గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళు తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసు కుంటూ, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారికి అండగా వుండే ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి, మా సభ్యులు భాషా , రవి, వినోద్ చౌదరి, సురేందర్, రాంబాబు, మూర్తి , శేఖర్ నాయుడు, వెంకట్రావ్, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి , నరేశ్ నాని, అభిజిత్, రాము, యశ్వంత్, వరుణ్, మహేశ్ బాబు లకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లీలా ప్రసాద్ తెలిపారు.



## మొగిలిగిద్ద పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

### - పూర్వ విద్యార్థి ఉదారత

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**ఫరూఖ్‌నగర్, రంగారెడ్డి జిల్లా:**

మండలంలోని మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో సోమవారం (మార్చి 2, 2026) విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాల జి.హెచ్.ఎం. కె. శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, 1965-66 బ్యాచ్ పూర్వ విద్యార్థి, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ శ్రీకల్వ మల్లికార్జున అప్ప ఆర్థిక సహకారంతో విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గందె సురేష్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించబడింది.

**ముఖ్య అతిథుల ప్రసంగాలు:**

గందె సురేష్ (జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు):"తాను చదువుకున్న పాఠశాల మీద మమకారంతో మల్లికార్జున అప్ప గారు ముందుకు వచ్చి విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం అభినందనీయం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి సహకారం అందితే వారు మరింత ఉత్సాహంగా చదువుకుంటారు."

**ఎల్కుర్తి నారాయణ (ఫరూఖ్‌నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు):**

"సామాజిక స్పృహతో పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం గొప్ప విషయం. మల్లికార్జున అప్ప గారి లాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శం. విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి."

**హన్మారి మురళీధర్ (మండల మాజీ అధ్యక్షులు):**

"ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం ఎంతో అవసరం. విద్యార్థుల అవసరాలను గుర్తించి, సమయానికి ప్లేట్లు పంపిణీ చేయడం సంతోషకరం. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని కోరుకుంటున్నాను."

**నీల రవీందర్ (సామాజిక కార్యకర్త):**

"మౌలిక వసతుల కల్పనలో దాతల పాత్ర కీలకం. పాత విద్యార్థులు తమ పాఠశాలను గుర్తుంచుకోవడం నేటి తరానికి స్ఫూర్తిదాయకం."



**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు జి. శ్యాంసుందర్, మల్లేష్, భక్తవత్సల్, మల్పెద్ది శ్రీనివాస్, నిరంజన్, మరియు 1971-72 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు మరియు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దేవరకొండ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో

**దేవరకొండ నీలగిరి వార్త**

బాలికలు బాల్య దశలో తరగతి గదిలో విద్యను అభ్యసించి బాలికల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని దేవరకొండ సిడిపిఓ చంద్రకళ అన్నారు.దేవరకొండ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో దేవరకొండ గర్ల్స్ హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది, బాల్యవివాహాల వల్ల విద్య ఆగిపోతుంది ,ఆరోగ్య సమస్యలు వస్తాయి, భవిష్యత్తు నాశనం అవుతుంది ,కాబట్టి ఎక్కడైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఉంటే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేశారు, బాలిక విద్యా ప్రాముఖ్యత ,విద్య అనేది బాలిక ప్రాథమిక హక్కు బాలికను కాపాడితే సమాజం అభివృద్ధి చెందుతుందని బాలిక చదివితే దేశం ముందుకు సాగుతుందని తెలియజేశారు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం అజ్గరి కథూన్ సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా బాలబాలికలపై పడుతుంది సోషల్ మీడియాను ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు, తెలియని వ్యక్తులతో చాట్ చేయకూడదు, వ్యక్తిగత సమాచారం మరియుఫోటోలు పంపకూడదు అని వివరించడం జరిగింది. విజయలక్ష్మి సూపర్వైజర్ మాట్లాడుతూసైబర్ బుల్లింగ్ డిజిటల్ వైలెన్స్ జరిగినట్లయితే 1930 , మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో బాలికలకు చైల్డ్ మ్యారేజ్ వలన కలిగే నష్టాలపై వ్యాసరచన పోటీ నిర్వహించి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది , ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ డి చిట్టెమ్మ స్కూల్ టీచర్స్ అంగన్వాడి టీచర్స్ మణెమ్మ,సుశీల పాల్గొనడం జరిగినది.




# సూర్యాపేట ను రాష్ట్రం లోనే ఉత్తమ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తాము

**- సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీని రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిని మరియు వివిధ గ్రామాలలో గెలిచిన ఆర్యవైశ్య సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకు జరిగిన సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి మాట్లాడుతూ తనకు పట్టణంలోని 46వ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో 48 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 41 వేల ఓట్లు సాధించటం ఒక రికార్డు అని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే ఐదేళ్ల కాలంలో సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట ను ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. పట్టణంలో పారిశుధ్య పనుల నిర్వహణను మరింత మెరుగ్గా చేస్తామని, ఎక్కడ సమస్యలు వున్నా పరిష్కరిస్తామని చెప్పారు. తమకు అండగా నిలుస్తున్న అన్ని వర్గాల ప్రజలకు వారు ధన్యవాదాలు తెలియజేశారు . సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఇస్తామని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డికి, ఎఐ సిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డికి, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు సన్మానం చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు






మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు. గ్రామాలలో ఆర్యవైశ్యుల జనాభా తగ్గిపోతుందని అందరూ పట్టణ ప్రాంతాలకు వలస పోతున్నారని అన్నారు. అయినప్పటికీ సూర్యాపేట జిల్లాలో ఆరు గ్రామపంచాయతీలలో సర్పంచులుగా ఆర్యవైశ్యులు గెలవడం హర్షనీయమని అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా విజయం సాధించిన మొరిశెట్టి లక్షాదికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ చలపాటి శివకుమార్ , అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, వెంకిపల్లి సర్పంచ్ ఇమ్మడి జయ కుమార్, టేకుమట్ల సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు,పస్తాల సర్పంచ్ బుక్కా శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, క్రమశిక్షణ సంఘం చైర్మన్ బండారు రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేరూరు అశోక్, అదనపు ప్రదాన కార్యదర్శి నూనె నాగన్న, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, కర్నాటి కిషన్, సవరాల సత్యనారాయణ, బొమ్మిడి లక్ష్మి నారాయణ, గోపారపు రాజు, కొత్త మల్లికార్జున్, బచ్చు పురుషోత్తం, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, యామా సంతోష్, శ్రీ రంగం రాము, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ చొరవతో పూర్తైన పనులు సంగొంది పరమేష్ కుమార్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఈటెల రాజేందర్ సహకారంతో, సంగొంది పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అమ్ముగూడా ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి అమ్ముగూడా ఎస్సీ స్మశాన వాటికలో అత్యాధునిక మౌలిక వసతులు: ఈటెల రాజేందర్ వారి చొరవతో పూర్తైన పనులు అమ్ముగూడా, యాప్రాల్: స్థానిక ఎస్సీ స్మశాన వాటికలో గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకుని, బిజెపి సీనియర్ నేత శ్రీ ఈటెల రాజేందర్ ప్రత్యేక సహకారంతో మరియు మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, స్మశాన వాటికకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మహిళలకు మరియు పురుషులకు ప్రత్యేకంగా అత్యాధునిక టాయిలెట్ (శౌచాలయ) సౌకర్యాలను నిర్మించడం జరిగింది. స్మశాన వాటికలో ఇలాంటి కనీస వసతులు కల్పించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అమ్ముగూడా యాప్రాల్ ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంగొంది పరమేష్ కుమార్ మాట్లాడుతూ.. "చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను ఈటెల రాజేందర్ వారి దృష్టికి తీసుకెళ్లగానే వారు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించారని" తెలిపారు. ప్రత్యేకించి మహిళలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక టాయిలెట్స్ నిర్మించడం ఒక మంచి పరిణామమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక దళిత సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు ఈటెల రాజేందర్ కు మరియు పరమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించాలి

**- యాతాకుల రాజన్న మాదిగ**
**- ఎంఎస్పి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు.- తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా శాతం ఎక్కువని అందుకే రాజ్యసభ సీటు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరుతున్నాం:-**
**- ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యపేట జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులతో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యాతాకుల రాజన్న మాదిగ ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులు, మరియు ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ, ఎంఆర్ పి ఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నుండి మాదిగలకు ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అందుకు రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరారు. గతంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశంలోనే మొట్ట మొదలు అమలు చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నందుకు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని, అందుకు పూర్తి బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు




రేవంత్ రెడ్డి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ,ములకలపల్లి రవి మాదిగ ,బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,ములకలపల్లి మల్లేష్ మాదిగ, మారతంగు రామంజి మాదిగ ఆదిముల్లా మోహన్ మాదిగ, మండలాల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ ,చెరుకుపల్లి కిరణ్ కుమార్ ఆకారం కొండలు మాదిగ , కొండపల్లి సూర్య ప్రకాష్ మాదిగ ,కొండేటి గోపి మాదిగ ఎడవెల్లి అరుణ్ కుమార్ మాదిగ, మొండి కత్తి మనోజ్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ తో మర్యాదపూర్వక భేటీ అయినా సంగొంది పరమేష్ కుమార్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఈరోజు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి. విజయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ వారిని కలిసి పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది. అమ్ముగూడా యాప్రాల్ ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంఘోభి పరమేష్ కుమార్ మాట్లాడుతూ.......స్మశానవాటికల అభివృద్ధి అమ్ముగూడ మరియు యాప్రాల్ హిందూ ఎస్ సి స్మశానవాటికలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా వివరించాము.స్థానిక సమస్యలు: మన పరిధిలోని ఇతర అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాము.కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, స్మశానవాటికల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తామని మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా పాల్గొన్నారు.



# దేవరకొండ ఖిల్లా బజార్ ఎంపీపీఎస్ పాఠశాలలో ముందస్తు హోలీ

**దేవరకొండ నీలగిరి వార్త**


దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజార్ ఎంపిపిఎస్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలను చిన్నారులతో పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికి ఒకరు రంగులను జల్లుకొని కేరింతలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి మాట్లాడుతూ సరదాలకు రంగులకు నిలయమైన హోలీ విద్యార్థుల జీవితాలలో రంగుల మయం కావాలని వారికి హోలీ పర్వదినాన శుభాకాంక్షలు తెలియజేసి హోలీ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు సరోజ మమత , సద్గుణ, పద్మ ,ఆయా బుస రాజు కోటమ్మ ,మిడ్ డే మిల్స్ నిర్వాహకురాలు మునిని పార్వతమ్మ ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ పట్టణ బీ ఆర్ స్ కౌన్సిలర్స్ కి సోషల్ మీడియా వారివార్స్ తరపున సన్మానం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులలో గెలిచిన కౌన్సిలర్స్.. ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన దీ=గా పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన హుజూర్ పట్టణ కౌన్సిలర్స్ 15వ వార్డు యన్. సుజాత శ్రీనాథ్, 16వ వార్డు చిట్టిపోతుల భద్రమ్మ, 17వ వార్డు బెల్లంకొండ సంధ్య అమర్, 7వ వార్డు వల్లెపు నాగరాజు లను ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో.. పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్,బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు అభిమల్ల నాగరాజు , ముళ్ళ గోపాలకృష్ణ మెరిగ వంశీ , సాయి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు హోలీ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం ముందస్తు హోలీ సంబరాలను అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. విద్యార్థులు హోలీరంగులను ఒకరిపై ఒకరు జల్లుకొని కేరింతల మధ్యన ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు హోలీ ఓ ప్రత్యేకమైన పండగ అని తెలిపారు. విద్యార్థులు రంగురంగుల హరివిల్లులను తలపించే విధంగా రంగులతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పోషక ఆహార దినోత్సవ అవగాహన సదస్సు

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్**

హుజూర్ నగర్ అంగన్వాడి కేంద్రం 5లో ప్రతి నెల నిర్వహించే గ్రామ పోషకాహార దినోత్సవ అవగాహన సదస్సు పంపిణీ కార్యక్రమానికి 16. 17 వ వార్డు కౌన్సిలర్స్ చిట్టి పోతుల భద్రమ్మ బెల్లంకొండ సంధ్యారాణి ముఖ్య అతిథిలుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు కౌన్సిలర్స్ భద్రమ్మ .సంధ్య లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రములో ప్రతి రోజు ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందించే ఒక పూట భోజనమును ప్రతి ఒక్క గర్భిణీ బాలింత తప్పనిసరిగా కేంద్రంలోని స్వీకరించాలని గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరినారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సోమమ్మ అంగన్వాడి టీచర్ ఆకుల రజిని న్యాయవాదులు జక్కుల నవీన్ చిట్టిపోతుల రమేష్ లబ్ధిదారులైన అనేకమందిని తల్లులు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.



## ప్రభుత్వం గ్రామీణ పేద ప్రజల సౌకర్యాల కోసం కృషి చేయాలి

- బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మునుగోడు, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 2:**




తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ పేద ప్రజల సౌకర్యాల కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం ఆయన మునుగోడు మండల కేంద్రం నుండి లింగ వారి గూడెం 20 కిలోమీటర్లు సామాన్యుని వలె టిక్కెట్కొని ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం లింగవారి గూడానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఇటీవల ఆయనకు కలిసి వినతి పత్రాన్ని అందజేశారని,మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడగా వెంటనే ప్రభుత్వం ఊరికి బస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు . గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. మారుమూల ప్రాంత ప్రజలకు బస్సు సౌకర్యాలు కల్పించినందుకు గాని చీకటి మామిడి, కొంపల్లి, చల్మడ,లింగ వారి గూడెం గ్రామ ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలతో శాలువాలు కప్పిసన్మానించారు. ఆయన వెంట నల్గొండ డిపో మేనేజర్ వెంకటరమణ, డిపో కంట్రోలర్ శవరయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు,బలుగూరి నరసింహ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి,బండమీది యాదయ్య,మండల కార్యదర్శి చాపల శ్రీను,ఉప్పునూతల రమేష్, ఈదుల కంటి కైలాస్, మనం వెంకన్న, కట్కూరి లింగస్వామి, తదితరులు ఆయన వెంట వెళ్లారు..

## గ్రామీణ వికాస్ బ్యాంకు సీసీ కెమెరాలను పరిశీలించిన స్థానిక ఎస్సై సంజీవరెడ్డి

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, మార్చి 2:**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సీసీ కెమెరాలను సోమవారం స్థానిక ఎస్సై సంజీవరెడ్డి పరిశీలించారు. బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి ని బ్యాంకు భద్రత, స్ట్రాంగ్ రూముల రక్షణ గురించి ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలమేరకుఅడిగితెలుసుకున్నారు.వినియోగదారులతోపాటు అనుమానిత వ్యక్తులు వచ్చిన సందర్భాల్లో గమనించాలన్నారు. బ్యాంకు లోపల, బయట ఉన్న సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. రాత్రి వేళల్లో గార్డుల ఏర్పాటు అంశాన్ని సంబంధిత అధికారులకు తెలుపాలని సూచించారు. మన పక్క మండలంలోని బ్యాంకు దోపిడీ చేయాలని ప్రయత్నించారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్త వహించాలని, ఏదైనా అత్యవసర సందర్భంలో వెంటనే తమని సంప్రదించాలని కోరారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.






## మూడవ ప్రపంచ యుద్ధానికి అవకాశాలు ఉన్నాయి

- టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

ప్రపంచ మానవాళి మనుగడకే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అమెరికా, ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ అధ్యక్షుడు మరణించడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులు ప్రారంభిస్తే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశముందని శీతల రోషపతి తన ఆందోళన వ్యక్తం చేశారు.గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం ఉన్న భారతీయులను తక్షణమే సురక్షితంగా భారతదేశానికి తీసుకురావాలని,వారి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,ప్రధాని నరేంద్ర మోదీని రోషపతి డిమాండ్ చేశారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్మికుల సమావేశంలో శీతల రోషపతి మాట్లాడుతూ ఇరాన్ పాలకుల మత అసహనం దేశాన్ని సంక్షోభ దిశగా నడిపిస్తోందని అన్నారు.ప్రజాస్వామ్య విధానాలను పాటిస్తూ,ప్రజలను గౌరవించి ఉంటే ఇలాంటి పరిస్థితులు రావని వ్యాఖ్యానించారు.ప్రజా సమస్యలపై నిరసన తెలిపిన ప్రతిపక్ష నాయకులు,ప్రజలపై తీవ్ర చర్యలు తీసుకున్నారని,వేలాది మందిని హతమార్చిన ఘటనలపై ప్రపంచ దేశాలు స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.చైనా,రష్యా ఐక్యరాజ్య సమితి పరిస్థితిని నియంత్రించేందుకు ముందుకు రావాలని,ఇందులో భారత దేశం కూడా కీలక పాత్ర పోషించాలని కోరారు రోషపతి.ఈ కార్యక్రమంలో వెంకన్న,పద్మ, శారద, మణి, రజిత, జానకి,తిరుపతమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

- కోదాడలో మెగా వైద్య శిబిరం. ప్రారంభించిన
- మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు..
- వైద్య శిబిరంలో 300 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 02**

మునగాల:మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్లో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతృదేవోభవ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులకు గుండె మరియు ఎముకల వ్యాధులకు నిపుణులైన వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ, గుండపునేని నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి,కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు,గౌరవ అధ్యక్షులు రాచర్ల కమలాకర్,ఉపాధ్యక్షులు బొగ్గారపు రేఖా రాణి, మంజుల, స్వాతి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





## నరసింహపురం గ్రామంలో స్త్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ





- మహిళలసాధికారి తసాధించటం కోసం గ్రామాలలో చేపడుతున్న
- శ్రీ శక్తి భవనం" సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 02**

మునగాల:మండలపరిధిలోని నరసింహపురంగ్రామంలో స్త్రీ శక్తి భవనాన్ని సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలో మహిళల సాధికారిత సాధించటం కోసం గ్రామంలో చేపడుతున్న ఈ స్త్రీ శక్తి భవనం ఉపయోగపడుతుంది,అనిఅన్నారు.మహిళలు ఈభవనంలో స్వయంసహాయక గ్రూపు సమావేశాలు నిర్వహించటం మరియు మహిళలకు సంబంధించిన ఇతర సమావేశాలు నిర్వహించడానికి తోడ్పడుతుందని అన్నారు. గ్రామసర్పంచ్ గాఎన్నికైన తొలి రోజులలోనే ఈభవనాన్ని నిర్మించటం చాలాసంతోషంగా ఉన్నదని ఆనందం వ్యక్తం చేశారు, మహిళామణులుఅందరూ ఈభవనాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందాలనిఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, మరియు వార్డుసభ్యులు, పచ్చిపాల అశ్విని, వీరబోయిన నరేష్,మీసాల బిక్షం,రేపూరి కళ్యాణి, కేశగాని కామేశ్వరి, పంచాయతీరాజ్ ఏ.ఈ.వసంత,పంచాయతీకార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు,గ్రామపెద్దలుబొమ్మ చిన్న వెంకన్న,గుండు లక్ష్మీనారాయణ, కారంగుల సైదులు, దేవాలయ కమిటీ చైర్మన్ గుండు మధుసూదన్ రావు.అల్లి చిన్నరామయ్య.కనకయ్య.లక్ష్మయ్య.వినోద్. శ్రీను, బాబు, వీరాస్వామి.నరేష్, మనోజ్ లింగయ్య.నాగరాజు,వెంకయ్య,మహిళాసంఘాలఅధ్యక్షురాలు బొమ్మ స్వాతి,వి.వో.ఏ. షేక్ సమీనా, మరియు మహిళా సంఘాల సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ కి నిధులను వెంటనే విడుదల చేయాలి

- బిఆర్ఎస్ మండల కన్వీనర్.. ఇడం కైలాసం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, మార్చి 2:**

చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రుణమాఫీకి వెంటనే నిధులు విడుదల చేయాలని గట్టుప్పల్ బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం సోమవారం గట్టుపల మండల కేంద్రంలో నేత కార్మికులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో చేనేత కార్మికులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత దానిని లక్షకు కుదించి చేనేత కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష రూపాయల రుణ మాఫీ పట్టణ ప్రాంతాలకే పరిమితం చేసే గ్రామీణ ప్రాంత చేనేత కార్మికులకు ఇవ్వలేదని, పల్లెలను విస్మరించడం అన్యాయమన్నారు.అదేవిధంగా చేనేత భరోసా, త్రిఫ్ట్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. వెంటనే నిధులు విడుదల చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని, అందులో భాగంగా చేనేత కార్మికులతో కలిసి కలెక్టర్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నేత కార్మికులు,బడుగు తిమ్మయ్య, నామని గణేశ, రవ్వ రాములు, సూరేపల్లి బుచ్చయ్య, పులిపాటి వెంకటేశం, పెదగాని రాములు, చెరిపల్లి రమేష్ ,గుర్రం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సురక్షితంగా సంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు జరుపుకుందాం

- పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో

- వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయ్యప్ప కుటుంబ సభ్యులు.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం....**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని నెలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై లేదా ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు.బైకులు, కార్లలో గుంపులుగా తిరుగుతూ పెద్ద శబ్దాలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు.పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659138,8712659139 కు సమాచారం అందించాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల వద్ద స్నానాలు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షిస్తూ మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సీతానగరం గ్రామంలో డ్రైనేజీ పూడికితీత పనులను ప్రారంభించిన సర్పంచ్ బాదావత్ వీరయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 02**

మునగాల:మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు సోమవారం పూడికతీత పనులు చేపట్టినట్లు గ్రామసర్పంచ్ బాదావత్ వీరయ్య తెలిపారు. మురుగు నీరు నిల్వ ఉంచకుండా, దుర్వాసన రాకుండా ముందస్తు చర్యగా ఈపూడికతీత పనులు నిర్వహిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రజలు కాల్వలో చెత్త వెయ్యకుండా సహకరించాలని, అప్పుడే పరిశుభ్రమైన గ్రామం సాధ్యమవుతుందని సర్పంచ్ గ్రామ ప్రజలకు సూచించారు.గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా నిరంతరం అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అలాగే గ్రామంలోని పలు వార్డులలో పిచ్చి చెట్లను తొలగించినట్లు సర్పంచ్ తెలియజేశారు.రానున్న వేసవికాలంలో త్రాగు నీటికి గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలియజేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లపు సతీష్, మూడో వార్డ్ మెంబర్ పుల్లూరి ఉపేందర్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్లోని నూతన కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ

- హనుమకొండ కలెక్టర్, కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కీ వినతి పత్రం అందించిన.- 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లో నూతనంగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి తాను చొరవ చూపుతానని హనుమకొండ జిల్లా కలెక్టర్ జిడబ్ల్యుఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ అన్నారు. సోమవారం రోజున హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో చాహత్ బా జ్పాయ్ గారికి మర్యాదపూర్వకంగా బొకే ఇచ్చి వినతిపత్రం 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఇచ్చినారు ముకుంద జగదాంబ కాలనీల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి మంకీ ఫుడ్ కోర్ట్ మీదుగాబైపాస్ రోడ్డు వరకు వందలాది వాహనంలు బస్సులు వెళుతున్నాయని రోడ్డు ఎగుడు దిగుడుగా కంకర తేలి ఉండటం వలన ప్రజలు ఇబ్బంది పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని ముకుందా లేఔట్ లో ఉన్న పార్కును అభివృద్ధి పరచాలని ముకుంద నుండి అవంత హోటల్ వెళ్ళు 60 ఫీట్ల రహదారిని అమలు పరచాలని మంకీ ఫుడ్ కోర్టు వద్ద ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని ముకుంద కాలనీకి ఆనుకొని ఉన్న చెట్లు చె దారాన్ని తొలగించాలని జిల్లా కలెక్టర్ కమిషనర్ చాహత్ వాజ్పాయ్ కి కార్పోరేటర్ మరుపల్ల రవి వివరించినారు చాహత్ బా జ్పాయ్ గారు స్పందిస్తూ వినతి పత్రంలో పేర్కొనబడిన పనుల విషయమును పరిశీలించి వెంటనే తగినసమాచారం ఇవ్వాలని మహానగర పాలక సంస్థ ఈ ఈ సంతోష్ ను ఆదేశించారు వినతి పత్రం ఇచ్చిన వారిలో జగదాంబ కాలనీ అధ్యక్షులు చుంచు పాపయ్య, ముకుంద కాలనీ అధ్యక్షులు భూక్య వినయ్, ముత్తినేని నవీన్, గజ్జెల అర్జున్, మాసాడి మల్లయ్య, ఎడ్ల క్రాంతి కుమార్, వెంకటపతి శివకుమార్ లు ఉన్నారు.



# బ్యాంకర్లు తీరు మార్చుకోవాలి

- ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 02**




మునగాల:బ్యాంకర్లు ఇన్సూరెన్స్ రంగంపై కాకుండా తమ సొంత బ్యాంకింగ్ సేవలపైనే దృష్టి సారించాలని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్.ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సూచించినట్లుగా, బ్యాంకర్లు కస్టమర్లపై ఇన్సూరెన్స్ పాలసీల కోసం ఒత్తిడి చేయడం సరికాదన్నారు. బీమా రంగంపై పూర్తి అవగాహన లేకుండా పాలసీలను అంటగట్టడం వల్ల వినియోగదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.బ్యాంకర్ల మాటలు నమ్మి తొందరపడి పాలసీలు తీసుకుంటే క్లైమ్ సమయంలో ఇబ్బందులు పడవలసి వస్తుందని పాలసీలు తీసుకోవాలనుకునే వారు బీమా రంగంపై పూర్తి అవగాహన, అనుభవజ్ఞులైన బీమా ఏజెంట్ల ద్వారానే కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని బ్యాంకర్లకు హితవు పలికారు.

## 6, 7 న జాతీయ సదస్సులను జయప్రదం చేయండి వివిధ రాష్ట్రాలకు చెందిన 60 మంది ప్రతినిధులు కాకతీయ యూనివర్శిటీ వీ.సీ. ప్రతాపరెడ్డి రాక

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈనెల 6,7 తేదీ లలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అబేట్ పరంజ్యోతి కోరారు. జాతీయ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ అఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్.. ఎక్స్ ఫ్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై జాతీయ నదుస్సు నిర్వహిస్తున్నలు‘ తెలిపారు. జాతీయ స్థాయి సదస్సుకు వివిధ యూనివర్శిటీ, కళాశాల లకు చెందిన ప్రతినిధులు హజరు కానున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన మొత్తం 60 మంది ప్రతినిధులు రానున్నట్లు తెలిపారు. జాతీయ సదస్సు ను కాకతీయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రతాప్రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా దోహద పడుతున్న జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో సదస్సు కన్వీనర్ డాక్టర్. సర్సింగ్ శ్రీనివాసరావు.కో- ఆర్డినేటర్ డాక్టర్ రమేష్, టాస్క్ కో- ఆర్డినేటర్డాక్టర్.ఎస్. నారాయణస్వామి ఇతర అధ్యాపకులు పాలుగోన్నారు..




## ప్రకృతి వ్యవసాయం పై అవగాహాన కల్పించాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహాన కల్పించాలని “నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండలం లోని చెన్నారం గ్రామం లో సోమవారం ప్రకృతి వ్యవసాయం పై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో ప్రత్యేక సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రకృతి వ్యవసాయం ను ప్రోత్సాహించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన భూమికి జీవ శక్తి పెరుగుతుందని అన్నారు... నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. పంటలకు మంచి గిరాకి వస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయానికి జీవ ఎరువులు, వర్మి కంపోస్టు, గోమూత్రం, ద్రవ జీవామృతం వివిధ రకాలు వాడాలని సూచించారు. ప్రతీ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టపోతుల నాగమణి, వ్యవసాయా విస్తీరణాధికారి దుర్గాభవాని, మాజీ చైర్మన్ మానుకొండ శ్రీనివాసరావు. ఆదర్శ రైతులు మంకెన వెంకటేశ్వరరావు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు....




# అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఘనంగా శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 02**

మునగాల:తెలంగాణరాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం కోదాడలో ఘనంగా జరిగాయి. కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అజీమ్ మాట్లాడుతూ శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ నాయకులు మునగాల మండలఅధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి,షరీఫ్ బాబా, జానీ మాలిక్ బాయ్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈ ఎల్ ఎస్ ఆర్ పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు


- నగర మేయర్ గుండు సుధారాణి.

- నాలుగు ఈ ఎల్ ఎస్ ఆర్ పరిధి ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తో నీటి సరఫరా తీరు పై సమీక్షా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఈ ఎల్ ఎస్ ఆర్ (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్) ట్యాంక్ లు గల పరిసరాలు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు నీటి సరఫరా సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు మేయర్ తగు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగర పరిధి లోని 11 వ డివిజన్ పరిధి లోగల ఐ హాస్పిటల్ వాటర్ ట్యాంక్, కే ఎం సి హాస్పిటల్ లో గల ఈ ఎల్ ఎస్ ఆర్, 24 వ డివిజన్ మట్టేవాడ ప్రాంతం లో గల ఈ ఎల్ ఎస్ ఆర్ తో పాటు 28 వ డివిజన్ లోని గాయత్రీ ఆలయం సమీపం లో గల ఈ ఎల్ ఎస్ ఆర్ లకు చెందిన వర్క్ ఇన్స్పెక్టర్లు లైన్ మెన్ లు, ఏ ఈ లు, డి ఈ లు ఈ ఈ లతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని, సమ్మర్ ను దృష్టిలో ఉంచుకొని ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ ల వాటర్ ఫిల్లింగ్ సమయాలను సమన్వయం చేసుకుంటూ ట్యాంక్ లను నింపాలని, రెగ్యులర్ గా సూచించిన సమయం ప్రకారం నీటి సరఫరా చేయాలని లైన్ మెన్ లు నిరంతరం ఒకరి తో మరొకరు పరిస్థితులకు అనుగుణం గా ఆయా ఈ ఎల్ ఎస్ ఆర్ లను ఫిల్లింగ్ చేసుకోవాలని,లైన్ మెన్ లు వారికి కేటాయించిన పరిధి లో నీటి లీకేజీ లను అరికడుతూ హ్యాండ్ బోర్ పంపు లకు మరమత్తు పనులు చేయించి వినియోగం లోకి తీసుకురావాలని, ఈ ఎల్ ఎస్ ఆర్ లు ఉండే ఆవరణ పరిశుభ్రం గా ఉండేలా చూస్తూ సరిఅయిన లైటింగ్ ఏర్పాటు ఉండేలా చూసుకుంటు నీటి సరఫరా లో జాప్యం లేకుండా నిర్ణీత సమయానికి ప్రజలకు నీటి సరఫరా జరిగేలా చూడాలని మేయర్ అన్నారు.ఈ సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు డి ఈ లు రాజ్ కుమార్ సతీష్ రాగి శ్రీకాంత్ మొజామిల్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ )

- రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గన్నారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వరంగల్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ను ఎన్నుకున్నట్లు,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నరసింహ తెలిపారు, శనివారం రోజున వరంగల్ జరిగిన రాష్ట్ర 4వ మహాసభలో 2వ సారిఎన్నుకున్నారు, ఈ సందర్భంగా గన్నారపు రమేష్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతోరెండోవసారి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షలు ఎండీ . యూసుఫ్ కి,ప్రధాన కార్యదర్శిఎం నరసింహ కి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే వరంగల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్ లో పని చేస్తున్న కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరం కోసం నిరంతరం కార్మికుల హాకులకోసం కృషి చేస్తానని అన్నారుమరియు నాతోపాటు వరంగల్ జిల్లా సికేం హాస్పిటల్ నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కలకోట్ల రాజు.దడిగెల సంధ్యరణి.రాష్ట్ర సమితి సభ్యులుగా. నగవెల్లి శంకర్.సక్కుభయి.పి.శోభ.బిస లావణ్య.జు×× హాస్పిటల్ నుండి.భస్కర్ల సతీష్. తిరుపతి రజిత రాష్ట్ర సమితి ఎన్నిక కావడం జరిగింది కావున రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ నీలగిరి వార్త :

నాగోల్ డివిజన్ పరిధి నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో సోమవారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఉప్పల స్వప్న శ్రీనివాస్ గుప్త ఘనంగా నిర్వహించినారు ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మల్రెడ్డి రంగారెడ్డి నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే బి గణేష్ గుప్తా ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా చికోటి ప్రవీణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఆర్థిక రాజకీయ సామాజిక ఉద్యోగ క్రీడల అన్ని విధాలుగా ముందుండాలని పురుషులతో సమానంగా సామాజిక హక్కుల కోసం పోరాటం చేయాలని అన్నారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు అనంతరం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెగా తంబోలా నిర్వహించి గెలుపొందిన మహిళ విజేతలకు బహుమతులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీను గుప్తా స్వప్న దంపతుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కళ్యాణి , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ మహిళ విభాగ్ మొదటి మహిళ



ఉప్పల స్వప్న,, చందా భాగ్యలక్ష్మి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షురాలు, లెంకలపల్లి మంజుల ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గోవిందరాజుల స్వామి గిరిప్రదక్షిణ వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ గోవిందాద్రి సేవాదళ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది స్వామి వారు శేష వాహనంపై నగర పురవీధుల గుండా విహరిస్తూ భక్తులను అనుగ్రహించాడు ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనువుల రత్నాకర్ శర్మగారు పాల్గొన్నారు వారు అనుగ్రహ సంభాషణ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామివారు, స్థానాచార్యులు మరుయోగుల వేణుమాధవ్ స్వామి ఇతర అర్చక బృందము పాల్గొన్నారు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ , స్థానిక పెద్దలు చింతాకుల సునీల్ , జారతి శ్రీనివాస్ , తోట పూర్ణచందర్ , సేవాదళ్ ప్రతినిధులు ఆడిక రంజిత్ , సాయి తేజ పటేల్ , ధనలక్ష్మి,శ్రీదేవి సుజాత, అరుణ పాల్గొన్నారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్××× ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా 5వ రోజు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనిట్××× ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. శ్రీదేవి సమన్వయ బాధ్యతలు చేపట్టారు.ఆరోగ్య శిబిరాన్ని సమయనగర్ కార్పొరేటర్ సోదా కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సమాజంలో ఆరోగ్య అవగాహన అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమని అన్నారు.శిబిరంలో అపోలో ఆసుపత్రికి చెందిన ఫిజిషియన్ డాక్టర్ అవినాష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ సహకారంతో పాటు సిస్టర్స్ రోగులకు అవసరమైన సూచనలు అందించారు. రక్తపోటు, షుగర్ పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రాథమిక మందులు పంపిణీ చేశారు.కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. కాలేజీ విద్యార్థులు స్వచ్ఛంద సేవకులుగా వ్యవహరించి శిబిరాన్ని విజయవంతం చేశారు.ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడినట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. శ్రీదేవి తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.




# ఇటీవల మరణించిన కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుడి కుటుంబానికి

- ఆర్థిక సహాయము అందించిన
- వరంగల్ మార్కెట్ వ్యాపారస్తుల పరుపతి సంఘం అధ్యక్షులు.
- బేతి.అశోక్ బాబు, సంఘ సభ్యులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ కూరగాయల మార్కెట్ కమిషన్ వ్యాపారస్తుడు శ్రీ శేర్ల చిన్న మల్లేశం ఈ మధ్యనే స్వర్గస్తులైనారు వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా ఉండేందుకు కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల పరపతిసంఘం తరపున అధ్యక్షులు బేతి అశోక్ బాబు 1.00000 ఒక లక్ష రూపాయలు వారి కుమారుడు ప్రదీప్ సంఘం తరఫున అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మల్లురి బాబురావు కాసర్ల రాజు, యుగేందర్ బేతి రాజు భద్రయ్య, కుమార్ స్వామి , వలిషట్టి మురళి , పిన్న రాజేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

- ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దివి 24-2-2026 నుండి 1-3-2026 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 1-00 గంటల నుండి అన్న ప్రసాద వితరణ నిర్వహించామని శ్రీ వారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవింద రాజులు ఈ నాటి అన్నదానం ను 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రారంభించారు ఇందులో సేవా సమితి కార్యదర్శి గుముదవెల్లి సత్యనారాయణ రావు కోశాధికారి రవ్వ కృష్ణ మూర్తి సభ్యులు గందె నవీన్ ,అశోక్,నూక సందీప్, పాలరపు కృష మూర్తి, రేపాల సురేష్, జూలూరి పెద్ద పున్నారావు, జూలూరి కిరణ్, బెలిదే వెంకటేశ్వర్లు, అకినేపల్లి మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్ ఆలయం లోని మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# కామ దహనం చేస్తున్న కార్పొరేటర్ మరుపల్ల రవి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చెడు ఆలోచనలు దహనం మంచి ఆలోచనలకు శ్రీకారం తో హోలీ శుభాకాంక్షలుడివిజన్ ప్రజలతో పాటు నగర ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందుగా గ్రామదేవతకు నమస్కారం చేసి కామ దహనం కార్యక్రమాన్ని విశేష ద్రవ్యాలతో పూజించి నిప్పంటించినకార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి రవి దంపతులు.అనంతరం ఆయన మాట్లాడుతూ చెడును దహనం చేస్తూ మంచి ఆలోచనలు చేస్తూ విజయం వైపు కొనసాగాలని కోరుకుంటూ నగర ప్రజలకు డివిజన్ ప్రజలకు హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ సుభిక్షంగా సంతోషంగా, ఉండాలని కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కనుకుంట్ల రవి, మరుపల్ల ఈశ్వర్ ప్రసాద్, కుడికాల సాంబశివరావు,మడత నరహరి, వెంకటేష్, మరుపల్ల గౌతమ్ గుడిమెల్ల రవి ఆకుతోట యుగేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రమాంబ హై స్కూల్ పూర్వ విద్యార్థుల 2000 అండ్ 2001 ఆత్మీయ సమ్మేళనము

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆదివారము 2000-01 సంవత్సరపు పదవ తరగతి పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి నాడు విద్యను అందించిన టీచర్లు అందర్నీ ఆహ్వానించి వారిని పూజించి శాలువాలతో షీల్డ్లతో సన్మానించడం వారి ఆశీర్వచనం తీసుకోవడం జరిగిందని సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో కార్యక్రమం ఎంతో సంతోషంగా ఆనందంగా జరిగింది ఈ కార్యక్రమంలో టీచర్ల పేర్లు ప్రధాన ఉపాధ్యాయులు వీరస్వామి సార్, కొమరయ్య సార్, రాములు సార్, వెంకట్ రెడ్డి సార్, ఎల్లయ్య సార్, శ్రీరాములు సార్,రాజారెడ్డి సార్,శ్రీదేవి టీచర్ జనార్ధన్ సార్, భరత్ కుమార్ సార్, అలాగే నా యొక్క విద్యార్థుల పేర్లు కూడా చెప్పడం జరుగుతుంది వి శ్రీకాంత్, డి రాం స్వరూప్, సి శ్రవణ్ కుమార్, టి అనిల్ కుమార్, వీ రాజు డి రాజు, ఎండి కలీం, ప్రవీణ్ కుమార్, బి విజయ్ కుమార్,నరేందర్ వీరేందర్, రమేష్,కరుణాకర్, కిరణ్ కుమార్,మాలతి, రమాదేవి, కే రేణుక,ఎస్ రేణుక, కల్పన, పాల్గొన్నారు. నా యొక్క మిత్రులందరికీ టీచర్లకు ఆనందంగా సంతోషముగా సన్మానించుకొని టీచర్లకు అన్ని విధానములో ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందని ఎస్ఎస్సి బ్యాచ్ 2000 అండ్ 2001 పూర్వపు విద్యార్థులు తెలిపారు.




# జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సూపరిండెండెంట్స్ తో సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారదా ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సూపరిండెండెంట్స్ లతో సమావేశం నిర్వహించి జిల్లాలో సంభవిస్తున్న వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, డాక్టర్ అందరు కూడా సమయపాలన పాటించి ప్రజలకు అందించవలసిన సేవలపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించినారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించినారు. ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జిజిహెచ్ నర్సంపేట, సికేఎం ,ఎంజీఎం, రీజనల్ హాస్పిటల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లలో ఎలాంటి డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పెండింగ్ లో ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినారు. ఆయా మెడికల్ ఇన్స్టిట్యూట్లో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ , నియామకాల కొరకు ప్రతిపాదనలు పంపాలని తెలిపినారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, సూపరింటెండెంట్స్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ కిషన్ ,డాక్టర్ లక్ష్మీదేవి, ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ అశ్విని కుమార్, మొదలగు వారు పాల్గొన్నారు.



# భవన ఋషి సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో కామదహనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పద్మశాలి భవన ఋషి సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇచ్చట పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూస రఘు ఆధ్వర్యంలో కామ దహనం నిర్వహించారు ఇచ్చట పద్మశాలి సంఘం సభ్యులు కూల బంధువులు తదితరులు సేవ సంస్థాన్ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు శ్రీపాదరావు చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ప్రాంతాల అభివృద్ధికి శ్రీపాదరావు ప్రత్యేక చొరవ చూపారని ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. డి.శ్రీపాదరావు జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జీ.ఎల్ ప్రసాద్, దాగం మల్లేష్, డీ.జీఎం పర్సనల్ అశోక్, సీ.ఎం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, ఏ.ఐ.టి.యు.సి జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిరహార దీక్ష చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు చెల్లించకుండా, వారిని గోస పుచ్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేపట్టి... వారికి దక్కాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిరహార దీక్ష చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.



# కనకదుర్గ జంక్షన్ లో కామ దహన కార్యక్రమాన్ని

- నిప్పు పెట్టి ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్,

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

కనకదుర్గ జంక్షన్ లో కామ దహనాన్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నిప్పు పెట్టి ప్రారంభించిన టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ దుష్టశక్తులపై విజయం సాధించినందుకు ప్రతికగా ఘనంగా సంతోషంగా హోలీ ముందు కామ దహనాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సర్వరియా సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు పునేరియా లక్ష్మీనారాయణ దేవసాని శ్రీనివాస్ పప్పు వేణు పూనేరియా మనోజ్ కుమార్ జంగం ప్రభాకర్ సర్వరియా శివశంకర్ గూడ శారద సర్వరియా సూర్య కళ పునేరియా నిర్మల దినేష్ ఠాగూర్ బజరంగ్ సింగ్ కిషోర్ హేమంత్ స్థానిక కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజావాణి కి 113 దరఖాస్తులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ, జడ్పీ సీఈఓ చందర్ లతో కలసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు.ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు.సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్లుప్తంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.



# చట్టం పై అవగాహన అవసరం - జిఎం రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 2013 పోష్ చట్టం పై మహిళ ఉద్యోగాలకు రాతపరీక్ష నిర్వహించారు. కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగాలకు అవగాహన కల్పించడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మదర్ థెరిసా సంస్థ అధ్యక్షురాలు కె.భువనేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళల పై లైంగిక వేధింపుల నివారణ కోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక చట్టం మహిళలకు రక్షణ కల్పిస్తుందని అన్నారు. 2013 అమలు చేసిన పోష్ యాక్ట్ పై ప్రతి సంస్థలో పని చేసే మహిళలందరికీ పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా మహిళల గౌరవాన్ని మరియు సమానత్వాన్ని కాపాడగలుగుతాం అన్నారు. ఈ వ్రాత పరీక్షలలో ముగ్గురిని ఎంపిక చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.జిఎం పర్సనల్ అశోక్, డి.వై.ఎఫ్.ఎం, ఎఫ్ అండ్ ఏ సరిత, ఎస్టేట్ అధికారిని నవనీత, సీనియర్ పి.ఓ రవళి, రూపలత, అనిత, రమణ కుమారి, సత్యనారాయణ పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

- మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,అదనపు, ఎస్పీ పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సిఐ లు రవి నాగేశ్వరరావు, ఆర్ఐ లు యాదగిరి రమేష్ ఎస్ఐ లు కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# 28వ డివిజన్లో ఘనంగా కామ దహన, హోలీ వేడుకలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం హోలీ సందర్భంగా మొట్ట మొదటిసారిగా కాముని కాలుస్తాం కాబట్టి కామ దహనం అయిన తర్వాత హోలీ ఆడుకుంటాము కానీ రేపు గ్రహణం ఉన్నందువలన హోలీని రేపు ఒంటిగంట మట్టుకు ఆడు కోవాలి లేని పక్షాన ఎల్లుండి బుధవారం రోజున హోలీ రంగులాటలను బుధవారం రోజున ఆడుకోవాలని గందే కల్పనా నవీన్ తెలిపారు వారి యొక్క డివిజన్లో వారి వీధిలో విన్నవారి స్ట్రీట్ ఈరోజు గండేకల్పన నవీన్ దంపతులు స్థానికులు కలిసి కామ దహనం చేసినారు అందరికీ హోలీ శుభాకాంక్షలు.



# హోలీ పండుగను సంతోషంగా ప్రమాదాలు దూరంగా జాగ్రత్తగా జరుపుకోవాలి

- మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



హోలీ పండుగ సందర్భంగా ఉత్సవం జరుపుకునే వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ సంతోషకర వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని మిల్స్ కాలనీ, ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై క్రమశిక్షణతో ఉండాలి అని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో పరిసరాలను గమనించాలని కోరారు. రంగులు ఇష్టపడని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లవద్దు అని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపకూడద కోరారు. ఉత్సవం విషాదం కాకూడదు అని అన్నారు.రసాయన రంగులు ఉపయోగిస్తే అనారోగ్యం కలిగే అవకాశం ఉన్నది, కావున సంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవాలని కోరారు. నివాసాలపై, ప్రార్థనా మందిరాలపై రంగులు చల్లకూడదు. పండుగ అంతరం ఎవరుకుడా లోతైన నీటిలోకి, నీటి ప్రవాహం ఉన్న కాల్వలోకి ఈతలకు వెళ్ళకూడదు. తొందరపాటు, అత్యుత్సాంతో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. ఇతరులను, మహిళలను గౌరవించాలి అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వీధుల్లో బహిరంగ ప్రదేశాలలో గుంపుగా ద్విచక్ర వాహనాలు ఇతర వాహనాల కదలికలను నిషేధం గలదు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి, అల్లర్లులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొనబడును.

# రాష్ట్ర ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి పొన్నం ప్రభాకర్ పండుగ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ మన సంస్కృతిలో స్నేహం, సౌహార్దం, ఆనందానికి ప్రతీక. రంగులలా మన జీవితాలు సంతోషాలతో నిండాలని, ప్రతి ఇంట్లో ఐక్యత, శాంతి, సుఖసమృద్ధులు నెలకొనాలని ఆకాంక్షించారు.మన రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న ఈ సందర్భంలో, అందరం కలిసికట్టుగా సామరస్యంతో ముందుకు సాగుదామని ,ద్వేషాలకు తావులేకుండా ప్రేమ, పరస్పర గౌరవంతో సమాజాన్ని మరింత బలపరచుదామని పిలునిచ్చారు. సహజసిద్ధమైన రంగులు , సంప్రదాయ పద్ధతిలో హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు.హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# అన్నపురెడ్డిపల్లిలో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- సర్వాంగ సుందరంగా ముస్తాబైన దేవాలయం

**అన్నపురెడ్డిపల్లి, మార్చ్2, నిలగిరి వార్త:-**

అన్నపురెడ్డిపల్లిలో వేంచేసివున్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది,స్వామివారి శోభాయాత్ర అనంతరం, రాత్రి 10 గంటలకు ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ మరకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవని వేద మంత్రోచ్ఛరానాల నడుమ వైభవంగా నిర్వహించారు, స్వామివారి దర్శనర్థం వచ్చిన భక్తులకి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ వేడుకను వీక్షించేందుకు వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు..



# వేములవాడ రాజన్న ఆలయ ద్వారాలు మూసివేత

## - రేపు చంద్రగ్రహణం సందర్భంగా భక్తులకు దర్శనాల నిలిపివేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని (మంగళవారం, 03-02-2026) చంద్రగ్రహణం కారణంగా తాత్కాలికంగా మూసివేరానున్నారు. గ్రహణం సంభవిస్తున్న నేపథ్యంలో ఆలయ సంప్రదాయాల ప్రకారం మంగళవారం ఉదయం 6:00 గంటల నుంచి భక్తులకు దర్శనాలను నిలిపివేసి, గర్భాలయ ద్వారాలను మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు దీనికి సంబంధించిన ఫ్లెక్సీ నీ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. గ్రహణ మోక్ష కాలం పూర్తయ్యాక, మంగళవారం రాత్రి 7:30 గంటల తర్వాత ఆలయ శుద్ధి, ప్రత్యేక సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ప్రాతఃకాల పూజలు ముగించుకుని భక్తులకు యథావిధిగా స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. గ్రహణం కారణంగా వేములవాడకు వచ్చే భక్తులు ఈ సమయాలను గమనించి సహకరించాలని అధికారులు కోరారు.





# మున్సిపల్ చైర్మన్ చెరో రేండున్నర ఏళ్ళ పదవీకాలంపై మీరు ప్రజలకు స్పష్టత ఇవ్వాలి - విపక్ష కౌన్సిలర్ల ఫైర్

## - ఫిబ్రవరి నెల సమావేశం ఎందుకు పెట్టలేదు?
## - మీడియా ప్రచారానికే పరిమితమైన అభివృద్ధి.. వార్డు ప్రజల సమస్యలు మీకు పట్టవా?

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ మున్సిపల్ పాలకవర్గం తీరుపై స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్లు మరియు సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు తమను అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో గెలిపిస్తే, ప్రస్తుత పాలకవర్గం ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తోందని వారు విమర్శించారు. ఫిబ్రవరి నెల ముగిసిన మున్సిపల్ సమావేశం ఎందుకు నిర్వహించడం లేదని, అసలు పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఒక్క సమావేశం కూడా ఎందుకు పెట్టలేదని నిలదీశారు. వార్డుల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే, వాటిని చర్చించి పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. కేవలం మీడియాలో ప్రచారం చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ, పట్టణ అభివృద్ధిపై లేదని వారు ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ పదవీకాలం విషయంలో 'చెరో రెండున్నర ఏళ్లు' అనే ప్రచారంపై ప్రజలకు వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల విషయంలో వెనుకడుగు వేస్తున్న పాలకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు ఈ సమావేశంలో కౌన్సిలర్లు రామతీర్థపు మాధవి రాజు, వాసాల లావణ్య, సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మారం కుమార్, కొండ కనుకయ్య, సలీమ్, కందుల క్రాంతి కుమార్, జోగిని శంకర్, గూడూరు మధు, నిమ్మశెట్టి రాజు, రేగుల రాజేశం, పబ్బ మహేష్, మంత సందీప్, మామిండ్ల కనకయ్య, గోసుకుల నరసయ్య, లింగంపల్లి శ్రీనివాస్, గోపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

## - డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా,సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని, వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం శుభ్రంగా కడుక్కోవాలి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అని తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.



# ఆప్టోమెట్రిస్ట్ వినయ్ చక్రవర్తికి ప్రతిష్టాత్మక 'సేవా రత్న గోల్డెన్ నంది' అవార్డు

## - అంధత్వ నివారణే లక్ష్యం బాబు మోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకున్న వినయ్
## - సేవా రంగంలో రాజన్న సిరిసిల్ల బిడ్డకు గుర్తింపు: మెగా హెల్పింగ్ ఫౌండేషన్ పురస్కార వేడుక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాలలో భాగంగా, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ ఆప్టోమెట్రిస్ట్ వినయ్ చక్రవర్తికి 'సేవా రత్న గోల్డెన్ నంది అవార్డు-2026' లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో జరిగిన ఘనమైన వేడుకలో, మాజీ కార్మిక శాఖ మంత్రి మరియు ప్రముఖ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అందించే ఈ పురస్కారాల్లో, వైద్య మరియు సామాజిక సేవా విభాగంలో వినయ్ చక్రవర్తిని ఎంపిక చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో డాక్టర్ చీకోటి సంతోష్ పర్యవేక్షణలో వినయ్ చక్రవర్తి అనేక ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. చక్రవర్తి ఐ కేర్ (జష్టునెత్తీఝఝుతీష్ట్రఎ జుఎవఝుతీవ) తరపున సుమారు 110 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి వారికి చూపును ప్రసాదించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా వినయ్ చక్రవర్తి మాట్లాడుతూ.. తనకు ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన లయన్స్ క్లబ్ పెద్దలకు, ముఖ్యంగా క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంధత్వ నివారణే లక్ష్యంగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే తన ఆశయమని ఆయన పేర్కొన్నారు.



# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

## - మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడ ఘటనలో బాధిత కుటుంబాలు అధైర్యపడొద్దు

## - అండగా ఉంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడ పట్టణంలో ఇటీవల జరిగిన ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఆరా తీశారు. పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బాన్సువాడ ఘటనలో అరెస్ట్ అయిన వారి కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాన్సువాడ బీజేపీ ఇన్‌ఛార్జి యెండల లక్ష్మీనారాయణ ఘటన వివరాలను బండి సంజయ్‌కి వివరించారు. ఇది పార్టీ పరంగా జరిగిన గొడవ కాదని, ఒక యువతి పట్ల అసభ్యంగా కొందరు ప్రవర్తించారని బాధితులు పేర్కొన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులతో తమ టీం మాట్లాడుతున్నట్టు తెలిపారు. ఎవరు కూడా అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. బాన్సువాడ కు తమ నాయకులు వస్తుంటే అరెస్ట్ చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరే ఇలా ఉందని, వాళ్లే దాడులు చేసి మనవాళ్లను అరెస్ట్ చేస్తున్నారన్నారు. త్వరలోనే బెయిల్‌పై బయటకు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. అవసరం అయితే హైకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణంలో మున్సిపల్ వార్డు పరిధిలో

## - శాత్రాజుపల్లిలో ఘనంగా పార్లమెంట్ మహా క్రీడోత్సవాలు
## - యువత ఆరోగ్యానికి క్రీడలే తొలిమెట్టు: బిజెపి నేత రాపల్లి శ్రీధర్
## - ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి హైస్కూల్ గ్రౌండ్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి 'సంసద్ క్రీడ మహోత్సవం' ఘనంగా ప్రారంభమైంది. బిజెపి నేతలు పాల్గొని వాలీబాల్ కబడ్డీ, కోకో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ప్రధాని మోడీ స్ఫూర్తితో యువతలో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ మరియు వివిధ మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు.










# గ్రామపంచాయతీ నూతన గెలుపొందిన వార్డు సభ్యులకు అవగాహన సదస్సు

**కోటగిరి ,మార్చి1, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లకు గ్రామస్థాయిలో పండ్ల గురించి వాటిపై సిద్ధపడి ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఎంపీడీవో పలు సూచనలు అందజేశారు వార్డు సభ్యులు గ్రామంలో రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకొని తొలగించే విధంగా చేయాలని ఆదేశాలు జారినట్లు తెలియజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నూతన చట్ట ప్రకారం రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమించుకోకుండా చూసుకునే బాధ్యత నీపై ఉంటుందని తెలియజేశారు ఎక్కడైనా ఆక్రమిస్తే పై అధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో సూచించారు రెండు రోజులు అవగాహన సదస్సులో గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు తగు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కోటగిరి మండలంలోని వార్డు సభ్యులు మొత్తము హాజరయ్యారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రతి గ్రామంలో మొహమాటం లేకుండా గ్రామంలో ప్రతి పనిని నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష వాదిగా మాట్లాడకుండా ప్రభుత్వానికి చట్టానికి కట్టుబడి ఉండి చర్యలు తీసుకొని చూడాలన్నారు. ఈ విధంగా చేస్తే గ్రామం కట్టుబాట్లకు నియమాలకు కట్టుబడి ఉంటుందని ఎంపీడీవో సూచించారు. ఇలాంటి పనులు ప్రతి ఒక్క వార్డు సభ్యులు తప్పకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.



# కామారెడ్డి పట్టణ వైశ్యుల అనైక్యత వల్లనే మున్సిపల్ ఎన్నికలలో విఫలం

- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐవిఎఫ్ నూతన కమిటీ అభినందన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్యుల అనైక్యత వల్లనే మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో వైశ్య అభ్యర్థులను గెలిపించుకోలేకపోయామని,ఆర్థికంగా ఎంత ఉన్నత స్థితికి ఎదిగిన రాజకీయంగా తగిన గుర్తింపు లేకపోతే సామాజిక గౌరవం వైశ్యులకు ఉండదని అన్నారు. మన ఉనికినే మనం కోల్పోతే సమాజంలో మనకు ఎలాంటి సహాయ సహకారాలు పొందడం సాధ్యం కాదని అన్నారు.కామారెడ్డి మున్సిపల్ గత చరిత్రను పరిశీలిస్తే 15 సంవత్సరాలపాటు మున్సిపల్ చైర్మన్ లుగా అవకాశం కలిగిందని, గతంలో కామారెడ్డి మున్సిపాలిటీలో 6 గురు నుండి 8 మంది కౌన్సిలర్ లుగా గెలుపొందితే ఈ సారి ఒక్కరు మాత్రమే గెలుపొందడం చూస్తే రాజకీయంగా వైశ్యులు విఫలం కావడమే అని అన్నారు.ఇప్పటికే అవకాశాలు లేక



రాజకీయంగా వెనుకబడి ఉన్నామని రాజకీయ అధికారంతోనే వైశ్యులకు మరింత గుర్తింపు లభిస్తుందని అన్నారు, సామాజిక సేవలో దేశంలోనే ఎవ్వరూ చేయని సేవలు వైశ్యులు చేస్తుంటే రాజకీయ అభివృద్ధిలో మాత్రం అట్టడుగు స్థాయిలో మిగిలిపోతున్నామని దానికి వైశ్య పెద్దలు బాధ్యత తీసుకుని భవిష్యత్తు వైశ్య తరాలకు ఆదర్శవంతమైన రాజకీయ అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# వివేకానంద బిటాపర్ సైనిక్ విద్యార్థులకు ఘనసన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ సైనిక్ ఫలితాలలో వివేకానంద బిటాపర్స్ విద్యార్థుల ప్రభంజనం. జాతీయ సైనిక్ పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాలలో స్థానిక కామారెడ్డిలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు 26 మంది అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో విజయోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాడెంట్ కేసిరెడ్డి గురువేందర్ రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలు సాధించుటకు సహకరించిన తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వస్త్రాల వీర భద్రప్ప మాట్లాడుతూ భవిష్యత్లో కూడా బిటాపర్స్ పాఠశాల ఇలాంటి విజయాలు ఎన్నో సాధిస్తుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ఫా క్యాంపస్ రెక్టర్ చందుపట్ల శ్రీకాంత్ , కో ఆర్టినేటర్ బిందు , సైనిక్ శిక్షణ ఇంచార్జి సంజీవ్ ఉపాధ్యాయులు , విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.



# శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు

- శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన & క్రీడా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం మాట్లాడుతూ, శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.దుద్దిళ్ల శ్రీపాద రావు 02 మార్చి 1935న జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ధన్వాడ గ్రామంలో జన్మించారు. స్వగ్రామంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి, మంథనిలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనంతరం హైదరాబాద్ లో ఇంటర్మీడియట్, బి.ఎస్సి., ఆర్ట్స్ , లా విద్యలను అభ్యసించారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడైన ఆయన, ధన్వాడ గ్రామ సర్పంచ్గా పలు మార్లు సేవలందించారు. 1980లు మరియు 1990ల ప్రారంభంలో మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని పొందారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి విశిష్ట సేవలందించారు.స్పీకర్ గా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య




విలువల పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన నాయకుడిగా గుర్తింపు పొందారు. సభ గౌరవాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారు.గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన కృషి విశేషమైనదని సరళత, సమగ్రత, నిబద్ధత ఆయన వ్యక్తిత్వ లక్షణాలుగా నిలిచాయన్నారు. 1999 ఏప్రిల్ 13 న కరీంనగర్ జిల్లా అన్నారం గ్రామ సమీపంలో దుర్మరణం చెందారని, ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్, ఆర్డీఓ వీణ, డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా అధికారులు, ౧+ూ, టీఎన్జీఓల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫరీద్ పేట్ ఘటనపై కామారెడ్డి కలెక్టర్, మరియు ఎస్పీకి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి:వార్త:**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో ఎస్సీ వార్డు సభ్యురాలు డి. ప్రత్యూషపై జరిగిన బెదిరింపుల, అసభ్య పదజాలం ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్కు అధికారిక నోటీసులు జారీ చేస్తూ 15 రోజుల్లో పూర్తి స్థాయి చర్యల నివేదిక సమర్పించాలని ఆదేశించింది.ఫైల్ నం. ూ్రాజ=/ాూ/ు+/2026/325436 ప్రకారం, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై వెంటనే విచారణ జరిపిఖీ×= నమోదు జరిగిందా? ఎవరెవరిపై కేసులు నమోదు చేశారు?ఎస్సీ / ఎస్టి ూశ్ వర్తింపజేశారా?అరెస్టులు జరిగాయా?బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించారా?నష్టపరిహారం చెల్లించారా?అన్న వివరాలను స్పష్టంగా నివేదించాలని ఆదేశించింది.సమయానికి స్పందించకపోతే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్ సివిల్ కోర్ట్ అధికారాలను వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉన్నట్లు నోటీసులో స్పష్టం చేసింది.గ్రామస్థాయి ప్రజాప్రతినిధిపై బెదిరింపులు, అసభ్య పదజాలం సామాజిక అవమానాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో ఈ నోటీసు ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారాన్ని అత్యంత కఠినంగా తీసుకొని చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిణామం జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
(Jurisdiction: Telangana,Andhra Pradesh, Madhya Pradesh & Chhattisgarh)
906,C.G.O.TOWERS,KAVADIGUDA,HYDERABAD-500080
Tele:(040)27534907,29561965 (Fax):040-29561965
Toll Free No. 1800-1800-345
Email:ncsc.ap@nic.in

File No. APCR/OL/TG/2026/325436
Date : 02/03/2026

Notice

To

The District Magistrate ,Kamareddy,Telangana. collector-kmr@telangana.gov.in

The Superintendent of police ,Kamareddy,Telangana. sp@kmr.tspolice.gov.in

Sub: Harassment and Threatening

Sir/Madam,

Whereas a Complaint/information has been received by the National Commission for Scheduled Castes from Shri/Smt Devolla Prathyusha dated: 01/03/2026 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.

You are hereby requested to submit action taken report to the undersigned within 15 Days of receipt of this notice either by NCSC Portal/Post/Email (Email : ncsc.ap@nic.in ) or in person in the following format.

| S.No. | Date of Incident/ Thana and Brief details & nature of crime | Name & Address of Victim | Name of all Accused | Details of Action | | | Details of Compensation Amount given to Victim & date as per PoA Act and Rules by District Magistrate/Collector |
|---|---|---|---|---|---|---|---|
| | | | | FIR no & Date and Sections | No. of accused arrested & date | No. & date of Charge sheet Section of final report | |
| | | | | | | | |

Full detailed report to be given in an annexure.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

Encls: As above.

Yours faithfully

Copy for information :
Devolla Prathyusha,Fardipet village, palvancha Mandal, Kamareddy district ,Machareddy,Kamareddy,Telangana.

Dr. Gaddam. Sunil Kumar Babu
DIRECTOR


Print

# సైబర్ నేర బాధితులకు ఊరట

- ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందజేత
- కోల్పోయిన సొమ్మును తిరిగి పొందేందుకు 'లీగల్ ఎయిడ్' సేవలను అందుబాటులోకి.
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పరిధిలో సైబర్ నేరాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా న్యాయ విభాగం సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టాయి. కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. వరప్రసాద్, సైబర్ క్రైమ్ బాధితులకు ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందించాలని నిర్ణయించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బు కోల్పోయిన బాధితులు, ఆ నగదును తిరిగి పొందేందుకు ప్రక్రియలో భాగంగా సంబంధిత కోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే, ఆర్థికంగా వెనుకబడిన వారు లేదా ప్రైవేట్ న్యాయవాదులను సంప్రదించే స్థోమత లేని బాధితుల కోసం ప్రభుత్వం తరఫున ఉచితంగా 'లీగల్ ఎయిడ్ అడ్వకేట్' సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చారు. బాధితులు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వ న్యాయవాది ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తమ సొమ్మును తిరిగి పొందే చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయవచ్చు.కావున, సైబర్ నేరాల వల్ల నగదు నష్టపోయి, ఆ మొత్తం బ్యాంక్ ఖాతాలలో ఫ్రీజ్ అయి ఉన్న బాధితులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఈ ప్రక్రియపై మరిన్ని వివరాల కోసం బాధితులు టోల్ ఫ్రీ నంబర్:15100 లేదా తమ సమీప పోలీస్ స్టేషన్ను లేదా జిల్లా సైబర్ క్రైమ్



సెల్ను సంప్రదించవలసిందిగా కోరుచున్నాము.

# గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ ముగింపు

**హైదరాబాద్,మార్చి2 నిలగిరి వార్త**

హైదరాబాద్ లోని గిరిజన సాంస్కృతిక పరిశోధన–శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు శ్రీ విట్టా సర్వేశ్వర్ రెడ్డి విజయవంతంగా శిక్షణను పూర్తి చేసిన ముప్పై మంది గిరిజన ఆర్ట్ / క్రాఫ్ట్ టీచర్లను అభినందించి తమ తమ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఈ ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ కళను నేర్పించి వారి అభిరుచికి, ఆర్థికాభివృద్ధికై కృషి చేయాలని సూచించారు.÷ార్యక్రమ నిర్వాకులు గిరిజన సాంస్కృతిక పరిశోధన–శిక్షణ సంస్థం సంచాలకులు డా. వేమూరి సముజ్వల మాట్లాడుతూ ఈ అరుదైన శిక్షణ కార్యక్రమానికి వెసులుబాటు కల్పించిన గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ శ్రీ సబ్యసాచి ఘోష్ గారికి కృతజ్ఞతలు తెలుపడంతో పాటు ఈ శిక్షణలో నైపుణ్యం సాధించినవారు తమ తమ ఐటీడీఏలలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతికై కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నిష్ణాతులైన అభ్యర్థులు తాము తయారు చేసిన బ్లాక్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్ – చీరలు, షాలువాలు, డ్రెస్ మెటీరియల్స్– ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. శిక్షణనిచ్చిన డా. సునీత ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ కళకు అంతర్జాతీయ స్థాయి మార్కెట్ రెడీగా ఉందని, రెండు – మూడు రెట్లు లాభం వస్తుందని, గిరిజనులు తయారు చేసిన మెటీరియల్ను కొంతకాలం తమ సంస్థ ద్వారానే కొని వారికి మంచి మార్కెట్ చూపించగలమని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డెరెక్టర్లు శ్రీ పోచం, సంధ్యారాణి, సూపరింటిండింగ్ ఇంజనీర్ శ్రీమతి హేమలత, గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లిత్యనారాయణ, పీఈటీసీ కోఆర్డినేటర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్ 2026" రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రైవర్లకు మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

- కచ్చితత్వంతో కూడిన కంటి చూపుతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్
- భిక్నూర్, దోమకొండ పరిధిలో 110 మంది డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహణ..
- సురక్షిత ప్రయాణానికి పునాది కంటి ఆరోగ్యమే: డ్రైవర్లకు పోలీసుల అవగాహన
- కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి వెల్లడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న "అరైవ్ అలైవ్ 2026" రెండవ దశ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా భిక్నూర్ మరియు దోమకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలోని డ్రైవర్ల కోసం మెగా ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

భిక్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వైద్యులు డా. బాల్ నాయక్ ఆధ్వర్యంలో, అలాగే దోమకొండలోని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యుల సహకారంతో ఈ శిబిరాలు నిర్వహించబడ్డాయి. బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు వైద్య బృందం క్షుణ్ణంగా కంటి పరీక్షలు నిర్వహించింది. కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లను గుర్తించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి మాట్లాడుతూ, సురక్షిత ప్రయాణానికి స్పష్టమైన కంటి చూపు అత్యంత ముఖ్యమని తెలిపారు. దూరదృష్టి లోపం, చూపు మందగించడం వంటి సమస్యలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ఒకటని పేర్కొన్నారు. డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.

అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్



మరియు సీట్బెల్ట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, వాహనాలను పరిమిత వేగంతో నడపాలని సూచించారు. ముఖ్యంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, అప్రమత్తంగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. వాహనాల ఫిట్నెస్ను తరచూ తనిఖీ చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఏకాగ్రత కోల్పోయి తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు.

ఈ వైద్య శిబిరంలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి తో పాటు సిఐ సంపత్ కుమార్, ఎస్సైలు ఆంజనేయులు (భిక్నూర్), రాజు (రాజంపేట), విజయ్ (బి.పేట), దోమకొండ ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందిన డ్రైవర్లు పోలీస్ శాఖ చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# ప్రజలకు,గవర్నర్, సిఎం హోళీ శుభాకాంక్షలు

**హైదరాబాద్,మార్చి2 నిలగిరి వార్త**

తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి పండుగగా హోళీని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే పండుగ హోలీ అని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సహజ సిద్ధమైన రంగులు, సాంప్రదాయ పద్ధతులతో పండుగను జరుపుకోవాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సమైక్యతను చాటే పండుగ హోళీని వేడుకగా జరుపుకోవాలని అన్నారు. అలాగ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కూడా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండగ ప్రజల్లో రంగులు నింపాలని కోరుకున్నారు.

# అంతర్గాం తహసీల్దార్ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ రజిని రవి

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: మార్చ్ 2 :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి సోమవారం అంతర్గాం తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం మొదటిసారి ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి ఆయనతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిని రవి మాట్లాడుతూ లింగాపూర్ గ్రామానికి సంబంధించిన భూమి సమస్యలు, ఇతర స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని తహసీల్దార్ను కోరినట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులు తమకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎల్లప్పుడూ కృషి చేస్తానని, లింగాపూర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి తెలిపారు.



# మన్ కి బాత్ కార్యక్రమం పై క్విజ్ పోటీలు

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో ఆంధ్ర గీర్వాణ విద్యా పీఠం కళాశాల లో బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర నాయకులు తాడి మళ్ల విజయ వాణి ఆధ్వర్యంలో . ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కి బాత్ 131 వ ఎపి సోడ్ కు కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు బిజెపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగేంద్ర మాట్లాడుతూ ' మనసులో మాట ' అనే ఈ కార్యక్రమం ద్వారా దేశంలో జరిగే అనేక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలను వికసిత భారత్ సాధించేందుకు చెఎతన్యశీ కలుగచేస్తున్నారు .విద్యార్థులకు ముఖ్యంగా పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల మర్రి మురళీకృష్ణ,,బి వి ముత్యాల రావు, చెరుకూరి సాయి రాజు, మడిచర్ల రామ చంద్ర రావు, కొండపల్లి రత్న సాయి, భరద్వాజ శర్మ, కలగ శ్రీనివాస ,పట్టణ ఇంచార్జీ తురగ భాస్కరరావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమా రవాణా పై ఎమ్మార్వో కి ఫిర్యాదు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండల తాడిపూడి ఓపెన్ రీచ్లో నిబంధనలు కు విరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని వాటిపై చర్యలు తీసుకోవాలని తాడిపూడి గ్రామస్తులు నుండి సోమవారం నాడు మండల తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన పి.జి.ఆర్ ఎస్ లో పిర్యాదు వచ్చిందని తాళ్లపూడి తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గ్రామానికి చెందిన నామ సురేంద్ర, సిద్దా రాధాకృష్ణ తదితరులు మాట్లాడుతూ, కొవ్వూరు ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయం నకు తమ ఫిర్యాదులు అప్పగించినట్లు తెలిపారు. సత్వర చర్యాలు చేపట్టాలని, రానున్న కాలం లో ప్రమాదకర పరిస్థితులు ఎదురవ్వ నున్నాయని వారు పేర్కొన్నారు.




# సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కి వినతి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గంలో క్రైస్తవ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ బిషప్ కౌన్సిల్ మెంబెర్స్. వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గంలో క్రైస్తవులము రక్షణ బాప్తీస్మము పొందుటకు గోదావరి నది ఒడ్డున స్థలము కేటాయించాలని మరియు క్రైస్తవులు కళ్యాణములు శుభకార్యములు నిర్వహించుకునేందుకు వీలుగా కళ్యాణమండపము ఏర్పాటు చేయమని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిషప్ గెడ్డం విలియమ్స్ , గెడ్డం మధుబాబు కె జోసెఫ్ క్రిస్టియన్ పాల్ , జాన్ విక్టర్ , కౌలూరి డేవిడ్ రాజు జాన్ పాల్గొన్నారు.




# కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గంలో అనేక మంది దళిత పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి యున్నారు. ఉన్నతవిద్యను అభ్యసించి ఉన్నతమైన ఉద్యోగాలకు కోచింగ్ తీసుకునుటకు ఆర్థిక స్తొమత లేక చాలా వెనుకబడిపోయి ఉన్నారు. దూరప్రాంతంలకు వెళ్లి చదువుకునే స్థోమత లేదు. టాలెంట్ ఉండి కూడా ఆర్థిక స్థోమత లేక దళిత బిడ్డలు నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. కొందరు అయితే చిన్న చిన్న ఉద్యోగాలు లోనే స్దిరపడుతున్నారు.కావున సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గ దళిత బిడ్డలు ఉచితంగా సివిల్ సర్వీస్, గ్రూప్ 1, గ్రూప్ 2, బ్యాంకింగ్ రంగంలో, డీఎస్సీ కోచింగ్ తీసుకునుటకు కొవ్వూరు పట్టణంలో గాని రాజమండ్రి లో గాని దళిత బిడ్డలు ఉచితంగాలి చదువుకునుటకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చెయ్యమలని పెనుమాక జయరాజు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ కొవ్వూరు రెవిన్యూ ఏవో అచ్యుత కుమారి వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



# ఉద్యాన పంటల పై రైతులకు శిక్షణ

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గజ్జరం గ్రామంలో గల రైతులకు మంతెన రాజు గారి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఉద్యాన అధికారి కొవ్వూరు డి. సుధీర్ కుమార్ మాట్లాడుతూ కోకో పంటలో ఉద్యాన శాఖ ద్వారా కోకో మినిమల్ ప్రాసెసింగ్ యూనిట్లు రైతులకు 35% రాయితీ తో ఇవ్వడం జరుగుతుందని, అలాగే వివిధ రకాల అంతర పంటల రాయితీల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి శాస్త్రవేత్త విజయప్రసాద్ పాల్గొని వాతావరణం దృశ్య కోకో పాడ్ రాట్ అనే తెగులు వ్యాపించే అవకాశం ఉండడం వలన దీనికి సస్య రక్షణ గా హెక్సకోనజోల్ 5 శాతం 2మీ.లీటరు నీటికి , 10 రోజులు తరువాత కర్బెండిజిం + మన్కోజేబ్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. రాయితీ పై రైతులు అవగాహన కల్పించారూ. అలాగే ఆయిల్ పాములో నీటి యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు , ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వ్యవసాయ అధికారి రుచిత, మంతెన రాజు, గ్రామ ఉద్యాన, వ్యవసాయ సహాయకులు మరియు నవభారత్ ఆయిల్ పామ్ సిబ్బంది మరియు రైతులు గన్నిన సత్తిబాబు, కాకర్ల



జగద్గురు, కాకర్ల చంద్రశేఖర్, అల్లూరి సత్య శివరామకృష్ణ, పోసిన శ్రీకృష్ణదేవరాయలు, ముళ్ళపూడి రామచంద్రం, కొటారు శ్రీరామ్మోహన్, కొటారు జగదీష్ తదితర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కృత్రిమ అవయవాల కొలతల శిబిరం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కుత్రిమ అవయవాలు ఉచితముగ అందించుట కొరకు కొలతల శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఉభయగోదావరి జిల్లాలు, అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు జిల్లాల నుండి 60 మంది దివ్యాంగులు ఈ శిబిరమునకు వచ్చి కొలతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రక్కిలంక ప్రసన్న పిల్లల హాస్పిటల్ డాక్టర్ భాను ప్రసాద్ పాల్గొన్నారు, దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు సమాజానికి చాలా ఉపయోగ కరమైనవి అని తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమమునకు పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు. ఏ ఎస్ ఓ జోడాల వెంకటేశ్వరావు ,పాస్టర్ బాబురావు ,బాబు ప్రవీణ్ గుడ్ కేర్ వృద్ధాశ్రమము వరలక్ష్మి ,దాస్ కళ్యాణి , టీచర్ మోహన్ ,బాలకృష్ణ ,మారుతీ సూపర్ మార్కెట్ తోట వెంకన్న యాళ్ల బాబురావు , తదితరులు సహాయం అందించారు.దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతు 60 మంది దివ్యాంగులందరికి జైపూర్ లెగ్స్, కాలిపార్స్, క్రచ్చెర్స్, వీల్ చైర్స్, ట్రైసైకిల్స్,త్వరలో ఉచితముగ అందిస్తామని, 150 మందికి భోజనాలు ఏర్పాటు చేశామని, మా సంస్థ ఎప్పుడు పేదవారికి అండగ నిలబడుతుందని ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలియజేశారుకృత్రిమ అవయవాలు కావలసినవారు తమ 9391089381 సంస్థను సంప్రదించిన వారికి ఉచితముగా అందిస్తామని







తెలియజేశారు.ఈ కార్యక్రమం దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు తొర్లపాటి రాజు, అనపర్తి రాజు, సాధానాల కిషోర్,సుబ్బు,కే. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి





కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు మండలం తోగుమ్మి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాష్ ఇనిస్ట్యూట్ హెచ్డిబిఎఫ్ ఫైనాన్స్ సర్వీస్ వారి ఆర్థిక సహకారంతో రు 17 లక్షల నిధులతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి సోమవారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాష్ ఇనిస్ట్యూట్ హెచ్ డి బిఎఫ్ ఫైనాన్స్ ఆర్థిక సహకారంతో ట్రైనింగ్ హాల్ టాయిలెట్స్ హ్యాండ్ వాష్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు ఆర్ఓ ప్లాంట్ వాటర్ నిర్మాణాలు పనులు జరుగుతాయని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుదల ద్వారా విద్యార్థులు ఆరోగ్యం హాజరు శాతం మరియు విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజనాలు పరిశీలించి విధ్యార్థులతో ముచ్చటించారు. వాష్ హెచ్డిబిఎఫ్ ఫైనాన్స్ ప్రతినిధులు మాట్లాడుతూఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, శుభ్రమైన చేతులు కడుక్కునే సదుపాయాలు మరియు వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ ఎండిఓ వెంకటరమణ ఎంఈఓ సంసాన్ జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపని చిన్ని , ఎంపీపీకాకర్ల నారాయుడు టిడిపి కొవ్వూరు మండల అధ్యక్షులు, బేతిన నారాయణ , మద్దిపాటి సత్యనారాయణ , తోరం నగేష్ , ఉప్పులూరు సూరిబాబు ఉప్పులూరి చంద్రశేఖర్ , ఉప్పులూరి రాఘవులు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ వాష్ ఇన్స్టిట్యూట్ తరపున హైజీన్ ఎడ్యుకేటర్స్ కె. వినయ్ కుమార్, సిరిష, కన్స్ట్రక్షన్ సూపర్వైజర్ సతీష్, కమ్యూనిటీ మొబిలైజర్ వంశీ .పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

రాజమండ్రి రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమండ్రీ వారి ఆధ్వర్యంలో సోమవారం తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం లంకూరు గ్రామం లో కస్తూరిబా గాంధీ ఆశ్రమంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయా నందజీ మహారాజ్ తెలియజేసినారు.ఈ వైద్య శిబిరం లో డా"యన్నమని రామచంద్ర రావు డా"శ్రీనివాస్ రాయుడు. డా "సత్యం రమేశ్ బాబు. సుమారు 250మందికి రోగులకు వైద్యసేవలు అందించినారు వీరిలో 92 మందికి రక్త నీరుడు పరీక్షలు 4 గురికి థైరాయిడ్ పరీక్షలు, 4 ఈసిజిఎస్ నిర్వహించినారు.డా"యన్నమని రామచంద్ర రావు రొమ్ము క్యాన్సర్ పై వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు వారిలో 20 మందికి రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారుపరమహంస యోగానంద నేత్రలయ వేమగిరి వారిచే సుమారు 47 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ,7 మందిని శుక్లాం ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆసుపత్రి కి తీసుకుని వెళ్ళినారు 7 మందికి కళ్లజోళ్లు ఇవ్వనున్నారు. ఈ శిబిరంలో పరమహంస యోగానంద నేత్ర లయ ప్రోగ్రాం మేనేజర్ నక్కా చంటిబాబు సిబ్బంది పాల్గొన్నారు.కస్తూరిబా గాంధీ ఆశ్రమంలో రోగులకు సహాయకులుకు పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమప్రతినిధి కుమారి జి. సుశీల ,యాన్నమని వెంకటనారాయణ , శ్రీ పినపాటి వెంకట సత్య ప్రసాద్ , రామకృష్ణ మిషన్ కో ఆర్డినేటర్ కానుమో ను శ్రీనివాస్, రామకృష్ణా మిషన్ గిరిజన సంచార వైద్యశాల సిబ్బందిపాల్గోన్నారు.